అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 297 | 08-12-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

### కిషన్ రెడ్డికి తెలంగాణ గురించి

## మాట్లాడే అర్హత లేదు: మహేష్ గౌడ్

**హైదరాబాద్:**

కేంద్రమంత్రిగా ఉండి కూడా కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసిందేమీ లేదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపికి, కిషన్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిజెపికి డిపాజిట్ దక్కించుకోలేని కిషన్ రెడ్డి ఆలోచించాలని మహేష్ గౌడ్ సూచించారు. వచ్చే మూడేళ్లలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాం అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# తెలంగాణలో మార్పు లేదు

3 లో..

" కేసీఆర్ పోయిండు రేవంత్ వచ్చిండు"
తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు
కేసీఆర్ హయంలో నియంత పాలన కొనసాగింది
యే మొహం పెట్టుకుని వారోత్సవాలు జరుపుకుంటురు
ఇచ్చిన 6 గ్యారంటీలు ఏ వర్గానికి ఉపయోగ పడ్డాయని ప్రశ్న
సీఎం రేవంత్ రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి మూల్యం చెల్లించక తప్పదు
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పై పోరాటం చేస్తాం
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి







## విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్...

2

ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసు
విమానాల రద్దుపై ఇండిగోకు డీజీసీఏ ఫైర్
24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని డీజీసీఏ ఆదేశం
కొత్త నిబంధనల అమలులో వైఫల్యమే కారణం

## దేశద్రోహులను కాంగ్రెస్ పెంచి పోషిస్తుంది: రాంచందర్ రావు

**హైదరాబాద్:**

కాంగ్రెస్ హయాంలోనే హిందూవులపై దాడులు జరగుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ ను గద్దె దించేవరకు పోరాడతామని అన్నారు. ఇందిరా పార్క్ దగ్గర బిజెపి మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 6 గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు కాలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయలేదని విమర్శించారు. దేశద్రోహులను కాంగ్రెస్ పెంచి పోషిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేదని రాంచందర్ రావు మండిపడ్డారు.



2




## గోవా నైట్‌క్లబ్‌లో ఘోర అగ్ని ప్రమాదం

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'...



- రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్
- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

2 లో..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు.


### హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి

## ఎందుకంత కోపం.. ఎంపీ అరవింద్ ఫైర్

**ఢిల్లీ,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఇవాళ (ఆదివారం) ఢిల్లీ వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నందుకు కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో బాగా సంపాదించుకున్నారని ఆరోపణలు చేశారు. చాలా పద్ధతిగా అవినీతి జరిగిందని, మంత్రులు వాళ్ల బంధువులు, రేవంత్ బంధువులు బాగా సంపాదించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచన చేసిందని ఆక్షేపించారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ అరవింద్.





## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు హరీశ్‌రావు కీలక లేఖ

2 లో

## పలాశ్ ముచ్చల్‌తో వివాహం రద్దు.. స్మృతి ప్రకటన

**హైదరాబాద్:**

భారత మహిళ జట్టు స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన వివాహం గురించి గత కొంతకాలం జరుగుతున్న చర్చకి ఎట్టకేలకు స్మృతి చెక్ పెట్టింది. సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌తో నవంబర్ 23న స్మృతి వివాహం జరగాల్సింది. కానీ, కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడింది. అయితే ఇప్పుడు పెళ్లిని పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్లు స్మృతి ఇన్‌స్టా స్టోరీ ద్వారా స్పష్టం చేసింది."గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టు ఎన్నో ఊహాగానాలు సాగాయి. ఇప్పుడు నేను మాట్లాడటం ఎంతో ముఖ్యం. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండో కుటుంబాల గోప్యతను గౌరవించి.. ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. దేశాన్ని అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు ముందుకు సాగుతా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలుస్తా. నాకు మద్ధతిచ్చిన అందరికి ధన్యవాదాలు. ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది" అని స్మృతి తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చింది.పలాశ్ కూడా పెళ్లి రద్దవుతున్నట్లు ఇన్‌స్టాలో స్టోరీ పెట్టాడు. తన జీవితంలో మూవ్ ఆన్ అవుతున్నానని.. ఇది తన జీవితంలో అత్యంత కష్టకాలమని పేర్కొన్నాడు. తన ప్రతిష్టకు భంగం కలిగించే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన వారిపై తన లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని.. ఇలాంటి కష్ట సమయంలో తన పక్షాన ఉన్న అందరికి ధన్యవాదాలు తెలిపాడు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తేడా లేదు

**ఈ రెండు కుటుంబ, అవినీతి పార్టీలే**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు**

**మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలంటూ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తేడా లేదని.. ఈ రెండు కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలంటూ తెలంగాణ ప్రజలకు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మిగుల రాష్ట్రం కాస్తా అప్పుల రాష్ట్రంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన మనం చూశామని.. కేసీఆర్ కుటుంబ పాలన ఎంత అవినీతి చేసిందో అందరికీ తెలుసునని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం తెచ్చుకున్న ఈ ప్రత్యేక రాష్ట్రం కేసీఆర్ కుటుంబం చేతిలో ఆనాడు బందీ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిందని.. హామీలు అమలు చేయకుండానే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరుతో దినోత్సవాలు నిర్వహిస్తున్నారంటూ సీఎం రేవంత్‌పై మండిపడ్డారు. ప్రజలకు ఏం చేశారని ఈ ఉత్సవాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని కిషన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజలకి ఇచ్చే సన్న బియ్యానికి సైతం కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏం మార్పు రాలేదని.. కేసీఆర్ పోయి.. రేవంత్ రెడ్డి వచ్చారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పాలనలో మార్పు లేదు.. దోపిడీలో మార్పు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయిం చలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఈ రెండేళ్లలో అమలు చేసి ఉంటే ఇందిరాపార్క్ వద్ద తనతో చర్చకు వస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతుందని.. ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని, నిరుద్యోగ భృతి రూ.4వేలు ఎందుకు ఇవ్వలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. వృద్ధులు, వికలాంగులకి పెంచి ఇస్తామన్న పెన్షన్లు ఏమయ్యాయంటూ ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా కేంద్రమంత్రి నిలదీశారు. ప్రభుత్వ భూములని అమ్మకపోతే పూట గడవని పరిస్థితి సీఎం రేవంత్ రెడ్డిదంటూ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్‌లు రద్దు చేస్తామన్నారని.. వాటిని ఎందుకు రద్దు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. కుటుంబాలను రోడ్ మీద పడేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'...

**రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్**

**కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన**

**ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం**

**వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలం గాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజల ందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు.ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కా ర్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్...

**ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసు**

**విమానాల రద్దుపై ఇండిగోకు డీజీసీఏ ఫైర్**

**24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని డీజీసీఏ ఆదేశం**

**కొత్త నిబంధనల అమలులో వైఫల్యమే కారణం**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ భారీ సంఖ్యలో విమానాలను రద్దు చేస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు నోటీసులు జారీ చేసిన ఒక రోజు వ్యవధిలోనే, తాజాగా ఆదివారం ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు కూడా షోకాజ్ నోటీసు ఇచ్చింది.విమాన సిబ్బంది పనివేళలు, విశ్రాంతి సమయాలను నియంత్రించే కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలను సజావుగా అమలు చేయడానికి సరైన ఏర్పాట్లు చేయడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన నోటీసులో స్పష్టం చేసింది. ప్రణాళిక, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో తీవ్రమైన లోపాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంది.ఈ వైఫల్యం వల్ల ఇండిగో సంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937లోని రూల్ 42ఏతో పాటు సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ లోని పలు నిబంధనలను ఉల్లంఘించినట్లు డీజీసీఏ గుర్తించింది. విమానాలు రద్దయినప్పుడు ప్రయాణికులకు నిబంధనల ప్రకారం అవసరమైన సహాయం, సౌకర్యాలు కల్పించడంలో కూడా విఫలమైందని తెలిపింది.ఈ ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని అకౌంటబుల్ మేనేజర్‌ను డీజీసీఏ ఆదేశించింది. గడువులోగా స్పందించకపోతే అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరోవైపు, తాము రోజుకు 1,500 విమానాలు నడుపుతున్నామని, 95 శాతం నెట్‌వర్క్‌ను పునరుద్ధరించామని ఇండిగో ప్రకటించింది. అయినప్పటికీ, ఆదివారం కూడా దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమానాలు రద్దవడంతో ప్రయాణికుల కష్టాలు కొనసాగుతున్నాయి.

## గోవా నైట్‌క్లబ్‌లో ఘోర అగ్నిప్రమాదం

**గ్యాస్ సిలిండర్ పేలడంతో 25 మంది మృతి**

**ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

**చాలా బాధాకరమైన సంఘటన అన్న ప్రధాని మోదీ**

**మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గోవాలోని ఓ ప్రముఖ నైట్‌క్లబ్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తర గోవాలోని అర్పోరా ప్రాంతంలో ఉన్న బిర్చ్ నైట్‌క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.క్లబ్‌లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మృతుల్లో 16 మంది క్లబ్ సిబ్బంది, ముగ్గురు మహిళలు, నలుగురు పర్యాటకులు ఉన్నారు. కొందరు మంటల్లో చిక్కుకుని మరణించగా, ఎక్కువ మంది దట్టమైన పొగ కారణంగా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు భావిస్తున్నారు.ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఇది చాలా బాధాకరమైన సంఘటన అని అన్నారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అవసరమైన అన్ని



సహాయక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు హరీశ్‌రావు కీలక లేఖ

**శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడంపై అసహనం**

**క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వాహణలో నిబంధనల ఉల్లంఘన**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శు భాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ రెండేళ్లలో అసెంబ్లీ నిర్వాహణలో చోటుచేసుకున్న తీవ్రమైన వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పీకర్‌కు ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అసెంబ్లీ ప్రతిష్ఠను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో జరుగుతున్న పొరపాట్లను ఆ లేఖలో ఎండగట్టారు హరీశ్‌రావు. శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపో వడంపై అసహనం వ్యక్తం చేశారు. రూల్ 12 ప్రకారం సభా కార్యకలాపాలకు అవసరమైనన్ని రోజులు సభను నిర్వహించాల్సి ఉన్నా, అది జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే, సరైన కారణాలు లేకుండా సభను తరచూగా, హఠాత్తుగా వాయిదా వేయడం సభా సమయానికి సంబంధించిన రూల్ 13తో పాటు వాయిదా పద్ధతులకు సంబంధించిన రూల్ 16లకు విరుద్ధమని తెలిపారు హరీశ్‌రావు.సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సభ్యులకు ఉన్న ప్రధాన క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వాహణలో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రూల్స్ 38 నుంచి 52, అదేవిధంగా రూల్స్ 53 నుంచి 62 వరకు ఉన్న నిబంధనలను పాటించడం లేదని ప్రస్తావించారు. సభలో మంత్రుల నుంచి నేరుగా సమాధానం వచ్చే స్టార్డ్ క్వశ్చన్స్ చర్చకు రాకుండా చేస్తున్నారని, తద్వారా రూల్ 38 కల్పించిన ప్రశ్నల సమయ హక్కును కాలరాస్తున్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు. అంతేకాకుండా, ఒక ప్రశ్నకు సంబంధించి సమగ్రంగా చర్చించేందుకు, ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకునేందుకు సభ్యులకు ఉండే సప్లిమెంటరీ క్వశ్చన్స్ అవకాశాన్ని నిరాకరించడం, కుదించడం రూల్ 50 ప్రధాన ఉద్దేశానికి విఘాతం కలిగించడమేనని అన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే ప్రస్తావించే జీరో అవర్‌ను కూడా ప్రతిసారి కుదించడం సభా హక్కులను దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు హరీశ్‌రావు.అలాగే, అన్ స్టార్డ్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం.. రూల్ 39 ప్రకారం వీటికి లిఖితపూర్వక సమాధానాలు సభలో ప్రవేశపెట్టాలని సూచించారు. అలాగే, రూల్ 41 ప్రకారం నిర్ణీత గడువులోగా సభ్యులకు ఆ సమాధానాలు అందజేయాలని... కానీ ఈ నిబంధనలను పాటించకపోవడంతో సభలో జవాబుదారీతనం లోపించిందని ఆందోళన వ్యక్తం చేశారు.గత రెండేళ్లుగా అసెంబ్లీలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం (రూల్ 196, 198) కమిటీలను కచ్చితంగా నియమించాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసినా, కమిటీల పని మాత్రం ఆగకూడదని రూల్ 227 స్పష్టంగా చెబుతోందని, కానీ అసలు కమిటీలే లేకపోవడం వల్ల ప్రభుత్వ పనితీరుపై పర్యవేక్షణే లేకుండా పోయిందని తెలిపారు.అలాగే, ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్ రాజీనామా చేసినప్పటికీ, ఆ కమిటీని తిరిగి ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. కమిటీల పని ఎప్పుడూ ఆగకూడదని, సమావేశాలకు సరిపడా సభ్యులు ఉండాలని రూల్స్ 199, 201 చెబుతున్నా.. వీటిని పట్టించుకోకపోవడం వల్ల కమిటీల వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ స్పీకర్ నియామకం జరగకపోవడం మరో ప్రధాన ఉల్లంఘన అని ప్రస్తావించారు. రూల్ 8 ప్రకారం డిప్యూటీ స్పీకర్‌ను తప్పనిసరిగా ఎన్నుకోవాల్సి ఉంటుందని సూచించారు. సభలో సభ్యుల హక్కులను పరిరక్షించే ప్రివిలేజ్ కమిటీకి డిప్యూటీ స్పీకరే ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని, ఆ పదవి ఖాళీగా ఉండటంతో కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని చెప్పుకొచ్చారు. ఫలితంగా, సభ్యుల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఇది రూల్ 256, 257లకు విరుద్ధమని స్పష్టం చేశారు హరీశ్‌రావు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడమే అత్యంత ఆందోళనకరమైన విషయమని అసహనం వ్యక్తం చేశారు. శాసనసభ (ఫిరాయింపుల నిరోధక) నిబంధనలు–1986, ముఖ్యంగా రూల్స్ 3 నుంచి 7 ప్రకారం.. విచారణ జరిపి, నోటీసులు జారీ చేసి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా.. తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2) కు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు.గతంలో మణిపూర్ రాష్ట్రానికి చెందిన కైశం మేఘచంద్ర సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఫిరాయింపు పిటిషన్లపై నిర్ణీత గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా హెచ్చరించినప్పటికీ, ఆ తీర్పును పట్టించుకోకపోవడం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.


## కెనడా మాజీ ప్రధాని ట్రూడోతో ప్రేమాయణంపై అధికారిక ప్రకటన చేసిన పాప్ గాయని కేటీ పెర్రీ

**కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడోతో ప్రేమను ధృవీకరించిన కేటీ పెర్రీ**

**జపాన్ పర్యటన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన అమెరికన్ సింగర్**

**ట్రూడో భాగస్వామిగా కేటీ పెర్రీని పేర్కొన్న జపాన్ మాజీ ప్రధాని కిషిదా**

గత అక్టోబర్‌లో పారిస్‌లో తొలిసారి జంటగా కనిపించిన వైనం



అమెరికన్ పాప్ సింగర్ కేటీ పెర్రీ, కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో మధ్య ఉన్న ప్రేమబంధంపై వస్తున్న ఊహాగానాలకు తెరపడింది. తమ రిలేషన్‌షిప్‌ను కేటీ పెర్రీ అధికారికంగా ప్రకటించారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జస్టిన్ ట్రూడోతో కలిసి ఉన్న పలు ఫోటోలను షేర్ చేసి, తమ బంధాన్ని ప్రపంచానికి తెలియజేశారు.ఇటీవల జపాన్‌లో పర్యటించిన ఈ జంట, అక్కడ దిగిన ఫోటోలను పంచుకుంది. ఒక ఫోటోలో ఇద్దరూ చాలా సన్నిహితంగా, ఒకరినొకరు హత్తుకుని సెల్ఫీ తీసుకున్నారు. మరొక వీడియోలో ఇద్దరూ కలిసి భోజనం చేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. ఈ పోస్ట్‌కు "టోక్యో టైమ్స్ ఆన్ టూర్ అండ్ మోర్" అని కేటీ పెర్రీ క్యాప్షన్ ఇచ్చారు.ఈ పరిణామం జరగడానికి కొద్ది రోజుల ముందే జస్టిన్ ట్రూడో, కేటీ పెర్రీతో కలిసి జపాన్ మాజీ ప్రధాని ఫుమియో కిషిదా, ఆయన భార్య యూకోను కలిశారు. ఈ భేటీ తర్వాత కిషిదా ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. అందులో కేటీ పెర్రీని ట్రూడో భాగస్వామి అని సంబోధించారు. "కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో తన భాగస్వామితో కలిసి జపాన్ వచ్చారు. మేమిద్దరం కలిసి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి కృషి చేశాం. ఆ స్నేహం ఇలా కొనసాగుతుండటం సంతోషంగా ఉంది" అని కిషిదా పేర్కొన్నారు.కేటీ పెర్రీ (41), జస్టిన్ ట్రూడో తొలిసారిగా గత అక్టోబర్ 25న పారిస్‌లో కేటీ పుట్టినరోజు సందర్భంగా జంటగా కనిపించారు. అంతకుముందు జూలైలో కెనడాలో తమ పెంపుడు కుక్కలతో కలిసి వాకింగ్ చేస్తూ కెమెరా కంటపడ్డారు. మాంట్రియల్‌లో కలుసుకున్నప్పటి నుంచే ట్రూడో ఆమెను ఇష్టపడుతున్నారని కథనాలు వెలువడుతున్నాయి.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

## ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది




లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# తెలంగాణలో మార్పు లేదు

### " కేసీఆర్ పోయిండు రేవంత్ వచ్చిండు"

### తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు

### కేసీఆర్ హయంలో నియంత పాలన కొనసాగింది

### యే మొహం పెట్టుకుని వారోత్సవాలు జరుపుకుంటురు

### ఇచ్చిన 6 గ్యారంటీలు ఏ వర్గానికి ఉపయోగ పడ్డాయని ప్రశ్న

### తెలంగాణ కలలన్నీ కేసీఆర్ కుటుంబానికి బలయ్యాయి

### సీఎం రేవంత్ రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి మూల్యం చెల్లించక తప్పదు

### రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పై పోరాటం చేస్తాం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారని కేంద్ర గనులు, పర్యటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మార్పు లేదు.. కేసీఆర్ పోయిండు, రేవంతు వచ్చిండన్నారు. కేసీఆర్ హయాంలో నియంత పాలన కొనసాగిందని ఆయన అన్నారు. 6 గ్యారంటీలో ఏ ఒక్క వర్గానికి ఉపయోగపడ్డాయని, ఏ మొహం పెట్టుకొని వారోత్సవాలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కేసీఆర్ హయాంలో ఏ విధంగా ఉందో రేవంత్ ప్రభుత్వంలో అదేవిధంగా ఉందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అని కిషన్ రెడ్డి జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పై రాజీలేని పోరాటం నిర్వహిస్తామన్నారు.బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా అదే పద్ధతిలో పాలన సాగిస్తుందని విమర్శించారు. కేసీఆర్ కేంద్రీక ృతమైన అవినీతికి పాల్పడితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్, మంత్రులు వికేంద్రీక ృత అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ మంత్రివర్గంలో సమన్వయం లేదని, సమన్వయ పరచడానికి, అలాగే మంత్రుల బాగా పంపకాల కోసం మంత్రివర్గ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ఓ పెద్ద మేధావిగా చెప్పుకుంటే, రేవంత్ అంతకు మించిన స్థాయిలో ఉన్నాడని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఏం సాధించింది, ఇంకా మూడు సంవత్సరాలలో ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల కుటుంబాలకు 12 లక్ష రూపాయలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు లక్ష కోట్లు హామీ ఎక్కడ పోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే భర్తీ చేస్తా అన్న రెండు లక్షల ఉద్యోగాలు, అలాగే నిరుద్యోగులకు ఇస్తా అన్న రూ. 4 వేల నిరుద్యోగ భృతి, వీటితోపాటు విద్యా భరోసా కార్డు, రైతులు పండించే10 రకాల పంటలకు రూ.500 బోనస్ ఉత్త మాటలుగానే మిగిలిందన్నారు. రేవంత్ దిగజారి కేసీఆర్ బాటలో నడుస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణలో పెద్ద ఎత్తున కేసీఆర్ భూములు అమ్మాడని, భూములు అమ్మనిదే కాంగ్రెస్ ప్రభుత్వానికి పూట గడవడం లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. భూముల రేట్లు క ృత్రిమంగా పెంచి వేలంపాట వేయడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగం బాగుందని చెప్పే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిందన్నారు మంత్రి కిషన్ రెడ్డి మొత్తంగా పూర్తిస్థాయిలో భూముల దందా, మద్యం దందా పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని ఎద్దేవా చేశారు, విపరీతంగా బెల్ట్ షాపులు పెరిగిపోయాయని, మద్యంతో రాష్ట్రానికి 70 వేల కోట్ల ఆదాయం వచ్చిందని, వచ్చే సంవత్సరం లక్ష కోట్ల టార్గెట్ ప్రభుత్వం పెట్టుకుందని, ఇలా ఎవరి కొంపలు ముంచుతారన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ప్రభుత్వం చెల్లించడంలో విఫలం అయిందని భూములు అమ్మగా వచ్చిన డబ్బులతో కొంచెం కొంచెంగా సర్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబడ్డారు. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం రు.1.50 లక్షలు ఇస్తుందని, అదేవిధంగా సన్నబియానికి ఒక కేజీకి రూ.43 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఎంత మంది మహిళలకు రూ.2500 చెల్లించారో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేయడంలో కేసీఆర్ ను మించి పోయింది సింగరేణికి 42 వేల కోట్ల అప్పు ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది అలాగే బీర్ కంపెనీలకు కూడా ఇవ్వాల్సినటువంటి బకాయిలు ఇవ్వడం లేదు ఇలా ఎటు చూసినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, తుటుపల్లి రవి, దోనూరి వీరారెడ్డి గోలి మధుసూదన్ రెడ్డి, వీరేలీ చంద్రశేఖర్, నూకల నరసింహారెడ్డి, పల్లెబోయిన శ్యాంసుందర్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్, మిర్యాల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోహ్లి ముందు అతిపెద్ద రికార్డులు

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మూడో, నిర్ణయాత్మక వన్డే మ్యాచ్ డిసెంబర్ 6 శనివారం నాడు విశాఖపట్నంలో జరగనుంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమానంగా ఉంది. మూడో మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్ విజేతగా నిలుస్తుంది. ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లి ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను రెండు మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధిస్తూ 118.50 సగటుతో 237 పరుగులు చేశాడు. ఇప్పటివరకు అతను సిరీస్‌లో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. మూడో వన్డేలో విరాట్ కోహ్లి తన పేరు మీద సాధించగలిగే 3 రికార్డులు ఉన్నాయి. వాటిని కూడా బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. అందుకే ఆయన కోసం భారీ స్థాయిలో టికెట్లు సేల్ అయ్యాయి. విరాట్ కోహ్లి, దక్షిణాఫ్రికాపై వన్డే మ్యాచ్‌ల్లో ఇప్పటికే సెంచరీల హ్యాట్రిక్ సాధించాడు. ప్రస్తుత సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలో అతను వరుసగా 135, 102 పరుగులు చేశాడు. ఇంతకుముందు 2023 వన్డే ప్రపంచ కప్‌లో కూడా దక్షిణాఫ్రికాపై సెంచరీ సాధించాడు. ఇప్పుడు మూడో వన్డే మ్యాచ్‌లో కూడా సెంచరీ సాధిస్తే, విరాట్ వన్డే క్రికెట్‌లో దక్షిణాఫ్రికాపై వరుసగా 4 ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు సాధించిన తొలి క్రికెటర్ అవుతాడు.విరాట్ కోహ్లి ఇప్పటివరకు 555 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 27910 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన వారిలో అతను మూడో స్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో ఉన్న కుమార సంగక్కరను అధిగమించడానికి అతను 107 పరుగులు చేయాలి. సంగక్కర 28016 పరుగులు చేశాడు. విరాట్ మూడో వన్డేలో మరో 107 పరుగులు చేస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మన్ అవుతాడు.రెండు మ్యాచ్‌లలో విరాట్ కోహ్లి ఆడిన విధానంతో విశాఖ వన్డేపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మీడియా అండ్ ఆపరేషన్స్ బృందం నుంచి వై వెంకటేష్ ఇంగ్లీష్ ఛానల్స్‌తో మాట్లాడుతూ ఇలా పేర్కొన్నాడు: "మొదటి దశ టిక్కెట్లు నవంబర్ 28న అమ్మకానికి వచ్చాయి. స్పందన అంతా లేదు. కానీ రెండో దశ టిక్కెట్లు అమ్మకానికి ఒక రోజు ముందు, కోహ్లి రాంచీలో ఆ సెంచరీ చేశాడు. దీంతో అంతా మారిపోయింది." "అతనికి ఇక్కడ అద్భుతమైన రికార్డు ఉందని మనందరికీ తెలుసు... కాబట్టి రెండో మూడో దశ టిక్కెట్లు ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు, అవి నిమిషాల్లోనే అమ్ముడయ్యాయి." అని ఆయన చెప్పారు. రాంచీలో సెంచరీ తర్వాత, విరాట్ కోహ్లి రాయ్‌పూర్‌లో భారతదేశం- దక్షిణాఫ్రికా మధ్య జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో మరో సెంచరీ సాధించాడు. ఆ రోజు రుతురాజ్ గైక్వాడ్ కూడా ఫార్మాట్‌లో తన తొలి అంతర్జాతీయ సెంచరీని నమోదు చేశాడు. దురదృష్టవశాత్తు, అవి ఫలించలేదు, ఎందుకంటే ప్రోటీస్ 359 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్లు చేతిలో ఉండగా విజయవంతంగా ఛేదించింది.

## షమీ, వరుణ్ చక్రవర్తిని ఎందుకు పక్కన పెట్టారు

### మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశ్న

మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ బుధవారం రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో సమష్టిగా విఫలమైన భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 358 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఈ పరాజయంపై మాట్లాడిన హర్భజన్ సింగ్.. బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై దృష్టిసారించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు.'ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా లేకపోయినా మహమ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. బుమ్రా ఆడని మ్యాచ్‌లను కూడా భారత్ గెలిచింది. కానీ వన్డేలు, టీ20ల్లో మాత్రం ఫలితం భిన్నంగా ఉంటుంది. ఈ ఫార్మాట్లలో కూడా బుమ్రాకు ప్రత్యామ్నాయ బౌలర్లను కనుగొనాలి. అది స్పిన్నర్ అయినా పేసర్ అయినా వికెట్లు తీయగల బౌలర్‌ను గుర్తించాలి. ఇప్పటికే జట్టులో కుల్దీప్ యాదవ్ స్పిన్నర్‌గా ఉన్నాడు. అతనికి తోడుగా వరుణ్ చక్రవర్తిని కూడా జట్టులోకి తీసుకురావాలి. అతను ఇప్పటికే టీ20ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కాబట్టి వన్డేల్లో కూడా అవకాశం ఇవ్వాలి. మహమ్మద్ షమీని ఎందుకు పక్కనపెట్టారో నాకు అర్థం కావడం లేదు. ప్రసిధ్ కృష్ణ జట్టులో ఉన్నాడు. అతను మెరుగైన బౌలర్. కానీ అతను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఎంతో మంది మంచి బౌలర్లు ఉన్నారు. బుమ్రా లేకుంటే టీమిండియా బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకున్నా మ్యాచ్‌లను గెలిపించగల బౌలర్లను జట్టులోకి తీసుకురావాలి. వర్క్‌లోడ్‌లో భాగంగా బుమ్రా వన్డేలు ఆడటం లేదు. మరోవైపు మహమ్మద్ షమీకి అవకాశాలు ఇవ్వడం లేదు. అతను ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతున్నాడు. భారత్ 358 పరుగులు చేసినా ఓడిపోవడం తీవ్రంగా నిరాశపరిచింది. వికెట్లు తీయడానికి భారత్ ఒక మార్గాన్ని కనుగొనాలి. సొంతగడ్డపై టెస్ట్, వన్డే సిరీస్‌లు చేజార్చుకోకూడదు. ఈ వన్డే సిరీస్ కూడా ఓడిపోతే అభిమానుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఎట్టి పరిస్థితుల్లో మూడో వన్డేలో భారత్ విజయం సాధించాలి.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఆఖరి వన్డే డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా జరగనుంది.

## పరకామణి చోరీలో రాజీ వ్యవహారం దారుణం

### 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన యాత్ర

### ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విజయవాడ,

పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రంగా తప్పు పట్టారు. దేవుడి సొత్తు విషయంలో రాజీ చేయడం సరికాదని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసు విచారణను జగన్ స్వాగతించాలని కోరారు. ఈ వ్యవహారంలో సీసీ ఫుటేజ్ ఎలా తొలగించారో బయటకు రావాలని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి, పరకామణి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధర్మం కోసం మాత్రమే తితిదే నిధులు కేటాయించాలని కోరారు. ఇకపోతే ఈ నెల 11 నుంచి 25 వరకు భాజపా ఆధ్వర్యంలో అటల్-మోదీ సుపరిపాలన యాత్ర చేపట్టనున్నారు. యాత్రకు సంబంధించిన కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రిని రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తదితరులు ఆవిష్కరించారు. 'అటల్ ఆశయం.. మోదీతో సుసాధ్యం' పేరిట బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ శత జయంతి కార్యక్రమాలను గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 'వాజ్‌పేయీని పార్టీలకతీతంగా అందరూ గౌరవిస్తారు. మొదటి నుంచి గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. ఎవరినీ నొప్పించకుండా అన్ని పార్టీల మన్ననలను పొందిన వ్యక్తి ఆయన. నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారు' అని కొనియాడారు. అనంతరం శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ వ్యక్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పదవులను తృణప్రాయంగా త్యజించిన వ్యక్తి ఆయన. ఒక్క ఓటుతో ప్రధాని పదవి పోతుందని తెలిసీ.. విలువలు పాటించారు. అన్ని జిల్లాల్లో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాలు ఆవిష్కరిస్తాం అని తెలిపారు.

## మహానటి సావిత్రికి మరణం లేదు

### చిత్ర పరిశ్రమలో ఆమె చరిత్ర చిరస్థాయి

### అలాంటి నటులు నేడు లేరు..రారు

### మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు

### సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్,


మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. కంటితో కోటి భావాలు, నవరసాలు పలికించే ఆమె నటన అద్భుతం అన్నారు. ప్రస్తుతం అలాంటి నటీమణులు లేరు. ఈ విషయం చెప్పడానికి నాకు ఏ సంకోచం లేదు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే మంచి సినిమా తీస్తే తనతో సహా అందరూ ఆదరిస్తారని, ఈ ప్రపంచంలోనే అత్యంత చవకైన వినోదం సినిమా మాత్రమేనని వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక-నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. ఆ సినిమా చూస్తుంటే పాత రోజులన్నీ గుర్తు వస్తాయి. ప్రతి నిర్మాత ఇలాగే ఆలోచించాలి. మనవైన కథలు ఎన్నో ఉన్నాయి. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళు ృ', సుకుమార్ కుమార్తె సుప్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు. మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో-హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిర యశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాధ్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఏ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ఢమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమానాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్,



సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది. దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.

## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

**మానవతా సంక్షోభం నెలకొందని పిల్**

**తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన**

**న్యూఢిల్లీ,**

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ కుమార్

**పాట్నా,**

బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో, ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి, తమ జాబితాలో చేర్చింది. ఈ మేరకు సదరు సంస్థ నితీశ్ కుమార్‌కు ప్రత్యేకంగా అభినందన లేఖను పంపింది. ఒకే వ్యక్తి ఒక రాష్ట్రాన్ని పదిసార్లు పాలించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే అరుదైన ఘనత అని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన లేఖలో పేర్కొంది. "1947 నుంచి 2025 మధ్య కాలంలో పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి వ్యక్తిగా నిలవడం భారతదేశానికి గర్వకారణం. ఇది మీ అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. బీహార్ ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి ఈ అసాధారణ విజయం తార్కాణం" అని ప్రశంసించింది. సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నితీశ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆ సంస్థ కొనియాడింది. ఆయన నాయకత్వ పటిమ వల్లే పదేపదే ప్రజల మన్ననలు పొందుతున్నారని వివరించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంతో నితీశ్ కుమార్‌కు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్ విందు

**హాజరైన కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్**

**న్యూఢిల్లీ,**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం నిన్న రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హాజరుకావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. ఇదే కార్యక్రమానికి లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆహ్వానం అందకపోవడం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ పరిణామాలపై ఎన్డీటీవీతో మాట్లాడిన శశి థరూర్, తాను విందుకు ఎందుకు హాజరయ్యారో స్పష్టతనిచ్చారు. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన విధి నిర్వహణలో భాగంగానే తాను వచ్చానని తెలిపారు. "విదేశాలతో సంబంధాలు నెరపడం మా కమిటీ పరిధిలోని అంశం. ఆయా దేశాలతో చర్చల్లో ఏం జరుగుతుందో, అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకోవడం చాలా ఉపయోగపడుతుంది. అందుకే ఇక్కడికి వచ్చాను. అంతకుమించి ఇందులో మరేమీ లేదు" అని ఆయన వివరించారు. విందుకు తనను ఆహ్వానించడాన్ని తాను గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయడంపై థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో కొన్ని విషయాల్లో విభేదించినా, మరికొన్నింటిలో ఏకీభవిస్తూ ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలి" అని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్న నేపథ్యంలో పార్టీ మారే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఆయన ఆచితూచి స్పందించారు. "నేను కాంగ్రెస్ పార్టీ ఎంపీని. ఎన్నికల్లో గెలవడానికి చాలా కష్టపడ్డాను. వేరే నిర్ణయం తీసుకోవాలంటే చాలా విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయడమే తన ప్రధాన బాధ్యత అని థరూర్ స్పష్టం చేశారు.వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు..

## రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

**రాజస్థాన్,**

యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.
యువతను దోచుకుంటున్నారు

## విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి

**నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం**

**ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే**

**అమరావతి**

తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**అమరావతి,**

తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

**జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల**

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల

**అమరావతి,**

మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

**ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు**

**పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు**

**న్యూఢిల్లీ,**

ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాడు. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు.----------

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 73 ఓవర్లలో 6 వికెట్లకు 378 పరుగులు చేసింది. జేక్ వెదరాల్డ్(78 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 72), మార్నస్ లబుషేన్(78 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 65), స్టీవ్ స్మిత్(85 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 61) హాఫ్ సెంచరీలతో రాణించాడు.ట్రావిస్ హెడ్(43 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 33), కామెరూన్ గ్రీన్(57 బంతుల్లో 7 ఫోర్లతో 45) మరోసారి దూకుడుగా ఆడాడు. అలెక్స్ క్యారీ(45 బంతుల్లో 5 ఫోర్లతో 46 బ్యాటింగ్)తో పాటు మైఖేల్ నేజర్(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/113) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/93) రెండు వికెట్లు పడగొట్టాడు.జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ తీసాడు. ప్రస్తుతం ఆసీస్ 44 పరుగుల




ఆధిక్యంలో ఉంది. వన్డే తరహా బ్యాటింగ్‌తో ఆసీస్ దూకుడుగా ఆడింది. 5.17 రన్‌రేట్‌తో వేగంగా పరుగులు రాబట్టింది. మూడో రోజు ఆటలో తొలి సెషన్ మొత్తం ఆడినా ఆసీస్ ఆధిక్యం 150 పరుగులకు చేరుతుంది. అప్పుడు మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. తొలి టెస్ట్‌లో ఆసీస్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతకుముందు 325/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 9 పరుగులు మాత్రమే జోడించింది. జోఫ్రా ఆర్చర్‌ను బ్రెండన్ డగ్గెట్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించగా.. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నేజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గెట్ తలో వికెట్ తీసారు.

# ఐపీఎల్ అనేది పెద్ద టోర్నమెంట్


## నేను బ్యాటింగ్ మాత్రమే చేస్తే సరిపోదు

## కేకేఆర్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్

కోల్?కతా నైట్?రైడర్స్? మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ తాను ఐపీఎల్?కు గుడ్? బై చెప్పడం వెనుకున్న కారణాన్ని రివీల్ చేశాడు. 37 ఏళ్ల రస్సెల్ ఇటీవలే ఐపీఎల్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2026 సీజన్?కు సంబంధించిన వేలంలో తన పేరును ఉంచకూడదని నిర్ణయించకున్నట్లు చెప్పాడు. దీంతో కేకేఆర్ ఫ్యాన్స్? షాక్?కు గురయ్యారు. ఆల్?రౌండర్ రస్సెల్ అలా సడెన్?గా ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడో తెలియక ఆందోళన చెందారు. అయితే తాన రిటైర్మెంట్?కు అసలు కారణాన్ని రస్సెల్ స్వయంగా చెప్పేశాడు. రస్సెల్ రీసెంట్?గా ఓ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్?సైట్?కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. 'ఐపీఎల్ అనేది పెద్ద టోర్నమెంట్. ఈ టోర్నీలో మ్యాచ్‌లు ఎక్కువగా ఉంటాయి. చాలా ప్రయాణం చేయాల్సి ఉంటుంది కూడా. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్ ఇలా అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకోవడం చాలా కష్టం. ఒక ఆల్‌రౌండర్‌గా నాకు




అది మరింత ఛాలెంజింగ్‌గా ఉంటుంది. నేను బ్యాటింగ్ మాత్రమే చేస్తే సరిపోదు' 'ఒక్కో మ్యాచ్‌లో కనీసం 2 ఓవర్లు బౌలింగ్ కూడా చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే, బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. అంతేగానీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా




బరిలోకి దిగి సిక్స్‌లు బాదేస్తే సరిపోతుంది అని నేను అనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ సమర్థంగా చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను' రస్సెల్ వివరించాడు. అయితే ఐపీఎల్?లో ఆటకు గుడ్? బై చెప్పిన రస్సెల్ కోల్?కతా నైట్?రైడర్స్ జట్టుతో మాత్రం ఇంకా రిలేషన్ కొనసాగించనున్నాడు. ప్లేయర్?గా గుడ్? బై చెప్పిన రస్సెల్ వచ్చే సీజన్? నుంచి కేకేఆర్? కోచింగ్ స్టాఫ్?లో జాయిన్ కానున్నాడు. 'పవర్ఫుల్ కోచింగ్' అంటూ తాను రిటైర్మెంట్? పోస్టుకు రాసుకొచ్చాడు.కాగా, ఐపీఎల్ కెరీర్?లో రస్సెల్ మొత్తం 139 మ్యాచ్?ల్లో 174.18 స్ట్రైక్ రేట్?తో 2651 పరుగులు చేశాడు. ఇందులో 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88లి అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్. అటు బౌలింగ్?లోనూ రస్సెల్ రాణించాడు. ఐపీఎల్?లో 123 వికెట్లు నేలకూల్చాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు కేకేఆర్ రస్సెల్??ను రిలీజ్ చేసింది. దీంతో వచ్చే సీజన్?లో అతడు ఏ జట్టుకు ఆడాతాడో అని ఆసక్తి నెలకొన్న వేళ రస్సెల్ ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించేశాడు.

# డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో ఆసీస్ కు కోత !

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా వ్యూహం బెడిసి కొట్టింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ పింక్ బాల్ డే/నైట్ మ్యాచ్‌లో స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగిన ఆసీస్.. భారీ మూల్యం చెల్లించుకుంది. స్పిన్నర్ నాథన్ లయన్‌పై వేటు వేసిన ఆసీస్.. ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పిన్నర్ లేకపోవడంతో ఆసీస్ నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్‌రేట్‌కు కారణమైంది. తొలి ఇన్నింగ్స్‌లో నిర్ణీత సమయం కంటే 8 ఓవర్లు తక్కువగా వేసింది. స్లో ఓవర్ రేట్‌కు కారణమైన ఆసీస్‌పై ఐసీసీ చర్యలు తీసుకోనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌లో కోత పడనుంది. ఓవర్‌కు ఒక పాయింట్ చొప్పున కోత విధించనున్నారు.ఈ లెక్కన ఆసీస్ డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో 8 పాయింట్ల కోతకు గురవ్వనున్నాయి. ఆసీస్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో కూడా కోత పడనుంది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా స్లో ఓవర్ రేట్ కారణమైతే మరికొన్ని పాయింట్లకు కోతకు గురవుతాయి. ఈ జరిమానా.. ఆసీస్ ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేయనుంది.స్పిన్నర్ లేకపోవడంతోనే ఆసీస్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐదుగురు పేసర్లు బౌలింగ్ చేయడంతో ఆలస్యమైంది. అంతేకాకుండా



ఇంగ్లండ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించాడు. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా.. మిచెల్ నెజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గెట్ తలో వికెట్ తీసారు. స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంగ్లండ్ బ్యాటర్ జాక్ క్రాలీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'టాస్ పడగానే నాథన్ లయన్ జట్టులో లేడనే విషయం మమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. అతను లేకపోవడం మాకు కలిసొచ్చింది. పేసర్లను ఎదుర్కోవడం సులువైంది. బౌలింగ్‌లో వైవిధ్యం లేకపోవడంతో స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాను. ఆట కొనసాగే కొద్దీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది.'అని జాక్ క్రాలీ తెలిపాడు. 2011 తర్వాత నాథన్ లయన్ సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడకపోవడం ఇది రెండోసారి మాత్రమే. మ్యాచ్ ప్రారంభానికి గంట ముందే అతనికి ఈ విషయం తెలిసిందని, టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయంపై చాలా కోపంగా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి.

# భారీ రికార్డుకు అడుగుదూరంలో రోహిత్ శర్మ

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భారీ రికార్డుకు అడుగుదూరంలో ఉన్నాడు. అతడు శనివారం విశాఖ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌లో 27 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకుంటాడు. ఈ ఘనత సాధించిన నాలుగో భారత ప్లేయర్‌గా రికార్డులకు ఎక్కుతాడు.ఇప్పటివరకూ భారత్ తరపున సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్‌లు మాత్రమే అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు.రోహిత్ శర్మ ఇప్పటి వరకు 504 అంతర్జాతీయ మ్యాచ్‌లు (67 టెస్టులు, 278 వన్డేలు, 159 టీ20లు)ఆడాడు. 19,973 పరుగులు (టెస్టుల్లో 4301, వన్డేల్లో 11441, టీ20ల్లో 4231) సాధించాడు. మొత్తంగా 50 సెంచరీలు, 110 హాఫ్




సెంచరీలు అతడి ఖాతాలో ఉన్నాయి. మరోవైపు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతానికి 1-1తో సమంగా ఉంది. రాంచీ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించగా.. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో విశాఖ వేదికగా జరిగే మూడో వన్డే మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తారో వారే 2-1తో తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంటారు. ఈ క్రమంలో ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని ఇరు జట్లు భావిస్తున్నాయి.

# పోలీస్ కమిషనర్‌గా రిచా ఘోష్

మహిళల వన్డే ప్రపంచకప్ విజేత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విధ్వంసకర వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం.. సిలిగురి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ)గా నియమించింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (%ఇఖ్రా%) హోదాలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టింది. వెస్ట్ బెంగాల్ డీజీపీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శ్రీ రాజీవ్ కుమార్(ఐపీఎస్) చేతుల మీదుగా రిచా ఘోష్ బాధ్యతలు స్వీకరించింది. పోలీస్ డ్రెస్‌లో రిచా ఘోష్ డీజీపీని కలవగా.. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ పోలీస్ విభాగం పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. లేడీ సింగం రిచా ఘోష్ అని ఫ్యాన్స్ ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. క్రికెటర్ నుంచి పోలీస్ అధికారిగా నియామకమైన రిచా ఘోష్ జీవిత ప్రయాణానికి సంబంధించిన వీడియోను కూడా వెస్ట్ బెంగాల్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత జట్టు విజేతగా నిలవడంలో 22 ఏళ్ల రిచా ఘోష్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. దాంతో వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్లేయర్ అయిన రిచా ఘోష్‌కు డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ.34 లక్షల క్యాష్ ప్రైజ్ అందజేసింది. అంతేకాకుండా బంగా బిభూషణ్ అనే బిరుదును ప్రకటించింది. రిచా ఘోస్ స్వస్థలమైన సిలిగురిలోని చందమణి టీ ఎస్టేట్ ప్రాంతంలో ఆమె పేరు మీద కొత్త క్రికెట్ స్టేడియం కూడా నిర్మిస్తామని ప్రకటించింది.పవర్ హిట్టర్ అయిన రిచా ఘోష్ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసింది. మఖ్యంగా ప్రపంచకప్ ఫైనల్లో దూకుడుగా ఆడి భారత్‌కు భారీ లక్ష్యాన్ని అందించింది. 8 మ్యాచ్‌లు ఆడిన రిచా ఘోష్ 39.16 సగటు 133.52 స్ట్రైక్‌రేట్‌తో 235 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రిచా ఘోష్‌దే అత్యుత్తమ స్ట్రైక్‌రేట్. ఈ టోర్నీలో మొత్తం 12 సిక్స్‌లు బాదిన రిచా ఘోష్.. ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత ప్లేయర్‌గా నిలిచింది.

# కోహ్లీ, రోహిత్‌తో పెట్టుకోవద్దు

## గంభీర్‌ను హెచ్చరించిన మాజీ కోచ్ రవిశాస్త్రి

టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో పెట్టుకోవద్దని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను మాజీ కోచ్ రవిశాస్త్రి హెచ్చరించాడు. వ్యక్తిగత అజెండాతో వారిని ఇబ్బంది పెట్టడమంటే కొరివితో తల గోక్కోవడమేనని తెలిపాడు. వాళ్లకు చిర్రెత్తుకొస్తే అందరూ దెబ్బతింటారని వార్నింగ్ ఇచ్చాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కానీ మరో రెండేళ్ల వరకు జట్టులో కొనసాగుతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో రోహిత్, కోహ్లీకి పడటం లేదనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రవిశాస్త్రి మాట్లాడుతూ.. గంభీర్‌ను హెచ్చరించాడు.'ఆటలో కోహ్లీ, రోహిత్ తాతలు. వైట్‌బాల్ ఫార్మాట్ దిగ్గజాలు. వాళ్లను అనవసరంగా కెలకొద్దు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చిందంటే అందరూ దెబ్బతింటారు. అనుభవాన్ని అంగట్లో కొనుక్కోలేం. ఒకరు ఛేజింగ్ కింగ్ అయితే.. మరొకరు మూడు వన్డే డబుల్ సెంచరీలు సాధించాడు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై విమర్శలు గుప్పించాడు. వారి పేర్లను నేరుగా ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. కెరీర్‌లో పెద్దగా సాధించని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరమని భజ్జీ అభిప్రాయపడ్డాడు. 'ఏం సాధించని కొందరు ఆటగాళ్ల కెరీర్‌లను శాసిస్తుంటారు. నా విషయంలోనూ ఇలా జరిగింది. నా సహచరుల్లో చాలా మందికి ఇలా జరిగింది. చాలా దురదృష్టకరం. దీని గురించి ఎప్పుడూ ఎవరం మాట్లాడం. చర్చించం. విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడు మెరుగైన ప్రదర్శన చేస్తుంటే చాలా సంతోషంగా ఉంది. రోహిత్ శర్మ కూడా గొప్పగా ఆడుతున్నాడు. వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నారు. కెరీర్‌లో ఏ ఘనతలు అందుకొని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరం.'అని హర్భజన్ సింగ్ తెలిపాడు.



అక్షరకిలం

# పెళ్లి పీటలు ఎక్కనున్న స్మృతి మంధాన

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. ఆమె తన ప్రియుడు, ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాష్ ముచ్ఛల్ ను వివాహం చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా వారి పెళ్లి వేడుకలు స్మృతి మంధాన సొంత ప్రాంతం సాంగ్లీ లో మొదలుకానున్నాయంట. నవంబర్ 20న వివాహ వేడుకలు ప్రారంభమవుతాయని టైమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ నివేదించింది. 2019లో డేటింగ్ ప్రారంభించిన స్మృతి, పలాష్, జులై 2024లో వీరి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా భావోద్వేగ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌ను పంచుకోవడం ద్వారా వారి సంబంధాన్ని బహిరంగపరిచారు. మహారాష్ట్రలోని సాంగ్లీ ప్రాంతం స్మృతి మంధాన సొంత ఊరు. అందుకే ఆమె వివాహ వేడుకలను ఇక్కడి నుంచే ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. నవంబర్ 20న వేడుకలు మొదలుకానున్నాయంట. ఇరు కుటుంబాల సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొనే విధంగా ఈ వివాహ వేడుక జరగనుంది. స్మృతి మంధాన, పలాష్ ముచ్ఛల్ సుమారు ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీరిద్దరూ తరచుగా కలిసి దిగిన ఫొటోలు పంచుకుంటూ అభిమానుల దృష్టిని ఆకర్షించారు. ఇటీవల పలాష్ ముచ్ఛల్ స్వయంగా వీరి పెళ్లిని ధృవీకరించారు. ఇండోర్ నుంచి వచ్చిన పలాష్ ముచ్ఛల్%ß% "స్మృతి త్వరలో ఇండోర్‌కు కోడలు కాబోతోంది" అంటూ నవ్వుతూ ప్రకటించారు. ఈ ప్రకటనతో అభిమానులు, క్రికెట్ ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.క్రికెట్‌లో తన కవర్ డ్రైవ్‌లు, మెరుపు బ్యాటింగ్‌తో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న స్మృతి మంధాన.. ఇకపై సంగీత ప్రపంచంతో బంధుత్వం కలుపుకోబోతున్నారు. పలాష్ ముచ్ఛల్ బాలీవుడ్‌లో మంచి పేరున్న సంగీత దర్శకుడు. ఆయన సోదరి పాలక్ ముచ్ఛల్ కూడా ప్రముఖ గాయని అన్న విషయం తెలిసిందే.

# నేను ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నాను

## భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్

సిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యంపై తాజా సమాచారం ఇచ్చారు. గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో ఉన్న అయ్యర్ ప్రస్తుతం కోలుకుంటున్నట్లు తెలిపారు. దీని గురించి శ్రేయాస్ అయ్యర్ సోషల్ మీడియా పోస్ట్‌ను షేర్ చేస్తూ, "నేను ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నాను. రోజురోజుకూ మెరుగుపడుతున్నాను. మీ నుంచి నాకు లభించిన మద్దతుకు నేను చాలా కృతజ్ఞుడను. నన్ను మీ ఆలోచనల్లో ఉంచుకున్నందుకు ధన్యవాదాలు" అంటూ శ్రేయాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. దీంతో శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యంపై ఉన్న ఆందోళనలు తొలగిపోయాయి. ఆయన కోలుకుంటున్నందున, డిశ్చార్జ్ అయి మరో వారంలో భారతదేశానికి తిరిగి రావొచ్చు. ముంబైలో ఆయన చికిత్స కొనసాగించే అవకాశం కూడా ఉంది. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో, హర్షిత్ రాణా వేసిన బంతిని అలెక్స్ కారీ అద్భుతమైన షాట్ కొట్టాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నిలబడి ఉన్న అయ్యర్ వేగంగా పరిగెత్తి డైవింగ్ క్యాచ్ తీసుకున్నాడు. ఈ డైవింగ్ సమయంలో, అతని ఎడమ పక్కటెముకలకు తీవ్ర గాయం అయింది. దీని వల్ల అతని ప్లీహము (ప్లీహము) పైన ఉన్న అవయవంలో అంతర్గత రక్తస్రావం జరిగింది. దీని కారణంగా, అతను అస్వస్థతకు గురయ్యాడు. స్కానింగ్ నివేదికలో శ్రేయాస్ అయ్యర్ ప్లీహములో కొంత భాగం చీలిపోయినట్లు తేలింది. అందువల్ల, అతను ఇంటర్వెన్షనల్ ట్రాన్స్-కాథెటర్ ఎంబోలైజేషన్ చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం ఆయన కోలుకున్నారని, ఐసీయూ నుంచి వార్డుకు మార్చారని సమాచారం. శ్రేయాస్ అయ్యర్ మరో వారం రోజుల్లో భారత్ కు తిరిగి వస్తారని సమాచారం. ప్రస్తుతం వైద్య పర్యవేక్షణలో ఉన్న శ్రేయాస్ అయ్యర్ పూర్తిగా కోలుకోవడానికి రెండు నెలలు పడుతుందని తెలిసింది. అందుకే, నవంబర్‌లో జరగనున్న దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ కనిపించడు. జనవరి నాటికి పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లయితే మాత్రమే అతను న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లో కూడా కనిపిస్తాడు.

# నల్ల బ్యాండ్స్‌తో భారత్, ఆసీస్ ఆటగాళ్లు..

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న సెమీఫైనల్లో ఇరు జట్ల ఆటగాళ్లు నల్ల బ్యాండ్స్ ధరించి బరిలోకి దిగారు. 17 ఏళ్ల ఆసీస్ యువ క్రికెటర్ బెన్ ఆస్టిన్ అకాల మృతికి సంతాపంగా ఇరు జట్ల ఆటగాళ్లు బ్లాక్ ఆర్మ్ బ్యాండ్స్ ధరించారు. మెల్‌బోర్న్‌లో ప్రాక్టీస్ నెట్ సెషన్‌లో బంతి మెడ భాగంలో బలంగా తగలడంతో ఆస్టిన్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియా దివంగత క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణ ఉదంతాన్ని గుర్తు చేసిన ఈ ఘటన యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. 17 ఏళ్ల బెన్ ఆస్టిన్ మంగళవారం మధ్యాహ్నం ఫర్న్‌ట్రీ గల్లీలోని వ్యాలీ ట్యూ రిజర్వ్‌లో శిక్షణ తీసుకుంటుండగా ఈ విషాదకర సంఘటన జరిగింది. క్రికెట్ ఆస్ట్రేలియా వివరాల ప్రకారం..



ఈ యువకుడు నెట్స్‌లో హెల్మెట్ ధరించి బౌలింగ్ మెషీన్ ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. బంతి అతని మెడ భాగంలో బలంగా తాకింది. దాంతో ఆస్టిన్ క్రీజులోనే కుప్పకూలిపోగా.. అతన్ని హుటాహుటిన మోనాష్ మెడికల్ సెంటర్‌కు తరలించారు. తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ బుధవారం ఆస్టిన్ తుదిశ్వాస విడిచాడు. 2014లో ఫిలిప్ హ్యూజ్ కూడా ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లో ఇలానే గాయపడి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. యువ క్రికెటర్ అకాల మృతికి సంతాపం తెలిపిన భారత్, ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లు.. జాతీయ గీతాలపన సమయంలో బ్లాక్ ఆర్మ్ బ్యాండ్స్ ధరించి మౌనం కూడా పాటించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకోగా.. టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. గత మ్యాచ్‌లో గాయపడి జట్టుకు దూరమైన ప్రతికా రావల్ స్థానంలో షెఫాలీ వర్మ తుది జట్టులోకి రాగా.. రిచా ఘోష్, క్రాంతి గౌడ్ రీఎంట్రీ ఇచ్చారు. హర్లీన్ డియోల్‌పై వేటు పడగా.. ఉమా ఉద్వాసనకు గురైంది.ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ భారీ లక్ష్యం దిశగా దూసుకెళ్తోంది. కెప్టెన్ అలీస్సా హీలీ(5) త్వరగానే విఫలమైనా.. మరో ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ సెంచరీతో చెలరేగింది. దాంతో 27 ఓవర్లు ముగిసే సరికి ఆసీస్ వికెట్ నష్టానికి 178 పరుగులు చేసింది.

# ప్రాక్టీస్‌లో బంతి తగిలి క్రికెటర్ మృతి

ఆస్ట్రేలియా నుంచి ఒక హృదయ విదారకమైన వార్త వచ్చింది. మెల్‌బోర్న్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో 17 ఏళ్ల క్రికెటర్ బెన్ ఆస్టిన్ తలకు బంతి తగలడంతో మరణించాడు. ఈ ఘటన క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది.మంగళవారం మధ్యాహ్నం బెన్ మెల్‌బోర్న్‌లోని ఫెర్న్‌ట్రీ గల్లీలోని వ్యాలీ ట్యూ రిజర్వ్ గ్రౌండ్‌లో నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. నివేదికల ప్రకారం, అతను పూర్తి భద్రతతో హెల్మెట్ ధరించి బౌలింగ్ మెషిన్ ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు, అప్పుడు వేగంగా వచ్చిన బంతి అతని తల,మెడ మధ్య భాగంలో తగిలింది. ప్రమాదం జరిగిన వెంటనే అతన్ని తీవ్ర స్థితిలో మొనాష్ మెడికల్ సెంటర్‌కు తరలించారు, అక్కడ వైద్యులు ఎంత ప్రయత్నించినా బుధవారం నాడు అతను మరణించాడు. బెన్ క్లబ్ ఫెర్న్‌ట్రీ గల్లీ క్రికెట్ క్లబ్సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ ప్రకటన విడుదల చేస్తూ, "మా ఎదుగుతున్న నక్షత్రం బెన్ ఆస్టిన్ మరణంతో మేము తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాము. అతని మరణం మా మొత్తం క్రికెట్ కుటుంబంపై ప్రభావం చూపుతుంది. మా ప్రగాఢ సానుభూతిని అతని కుటుంబానికి తెలియజేస్తున్నాము."బెన్ ఒక గొప్ప క్రికెటర్ మాత్రమే కాదు, నాయకుడిగా, జట్టు ఆటగాడిగా కూడా అందరికీ ఇష్టుడు. అతను ముల్‌గ్రేవ్, ఆల్డెన్ పార్క్ క్రికెట్ క్లబ్‌లలో కూడా సభ్యుడు. బెన్ వేవర్లీ పార్క్ హాక్స్ కోసం జూనియర్ ఫుట్‌బాల్ కూడా ఆడాడు. ఫెర్న్‌ట్రీ గల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్నీ వాల్టర్స్ కూడా తన భావాలను పంచుకుంటూ, "బెన్ ఒక ప్రతిభావంతుడు, చాలా ప్రజాదరణ పొందిన ఆటగాడు. అతనిలాంటి క్రికెటర్లు చాలా అరుదుగా ఉంటారు." అని అన్నారు. ఈ సంఘటన క్రికెట్ అభిమానులకు 2014 నాటి విషాదకర ఘటనను గుర్తుకు తెచ్చింది, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఫిలిప్ హ్యూస్‌కు కూడా మ్యాచ్ సందర్భంగా మెడకు బంతి తగిలింది. కొన్ని రోజుల తరువాత అతను కూడా మరణించాడు. హ్యూస్ ఘటన తర్వాత క్రికెట్‌లో కంకషన్ ,భద్రతా గేర్‌కు సంబంధించి అనేక కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. విక్టోరియా విద్యా మంత్రి బెన్ కరోల్ మాట్లాడుతూ, ఈ కష్ట సమయంలో బెన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తుందని అన్నారు.

# సఫారీ కెప్టెన్ లారా వోల్వార్డ్ సరికొత్త రికార్డు

దక్షిణాఫ్రికా కెప్టెన్, స్టార్ బ్యాటర్ లారా వోల్వార్డ్ ప్రపంచ క్రికెట్‌లో తన స్థానాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 2025 మహిళల ప్రపంచ కప్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టుపై అద్భుతంగా ఆడి తన మొదటి ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ సెంచరీని నమోదు చేసింది. స్కిల్, క్లాస్‌తో కూడిన బ్యాటింగ్ ఆమెను గొప్ప ఆటగాళ్ల జాబితాలో చేర్చింది. కేవలం 26 ఏళ్ల వయస్సులో అంతర్జాతీయ క్రికెట్లో గొప్ప ఫామ్ కొనసాగిస్తున్న వోల్వార్డ్.. అక్టోబర్ 29న అత్యంత కీలకమైన సెమీ-ఫైనల్ వేదికపై మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడి తన తొలి ప్రపంచ కప్ సెంచరీ కలను నెరవేర్చుకుంది. ఆమె ఇన్నింగ్స్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్, అలిస్సా హీలీ వంటి దిగ్గజాల నాకౌట్ స్కోర్‌లతో పోల్చడం జరిగింది.మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టును లారా వోల్వార్డ్ ముందుండి నడిపించింది. ఆమె ఇన్నింగ్స్ క్లాస్, మాస్ అద్భుతమైన కలయికతో దాదాపుగా పరిపూర్ణంగా ఉంది. ఆమె పవర్ ప్లే అంతటా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లిన్సీ స్మిత్‌ను లక్ష్యంగా చేసుకుని పరుగులు రాబట్టింది. ఈ ఇన్నింగ్స్‌లో అత్యంత ప్రత్యేకత ఏమిటంటే.. ఒక వైపు వికెట్లు పడుతున్నప్పటికీ, ఆమె ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. ఆరోగ్యకరమైన స్ట్రైక్ రేట్‌ను కొనసాగించింది. ఆమె క్లాసిక్ డ్రైవ్‌లు,



వినూత్న స్ట్రోక్‌ల కలయికతో ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించింది.దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌కు లారా వోల్వార్డ్ అద్భుతమైన 116 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యంతో పునాది వేసింది. ఆ తర్వాత ఆమె మారిజానే కాప్‌తో కలిసి 72 కీలక పరుగులు జోడించింది. కాప్ ఔటైన తర్వాత కూడా లారా వోల్వార్డ్ వెనుకాడకుండా బ్యాటింగ్ కొనసాగించింది. జట్టును 250 పరుగుల మార్కును దాటించి తన తొలి ప్రపంచ కప్ సెంచరీని పూర్తి చేసింది. ఈ సెంచరీ దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో ఓ మరపురాని ఘట్టంగా నిలిచిపోతుంది.లారా వోల్వార్డ్ సాధించిన ఈ సెంచరీ కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాకుండా రికార్డులను కూడా బద్దలు కొట్టింది. మహిళల ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్ లో సెంచరీ సాధించిన మొదటి కెప్టెన్‌గా ఆమె చరిత్ర సృష్టించింది. ఈ ఇన్నింగ్స్‌తో ఆమె వన్డే సెంచరీల సంఖ్య 10కి చేరుకుంది. దీని ద్వారా



మహిళల వన్డేలలో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల ఆల్-టైమ్ జాబితాలో ఆమె ఉమ్మడిగా ఐదో స్థానంలో నిలిచింది. ఆమె 169 పరుగుల స్కోరు మహిళల ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ల జాబితాలో హర్మన్‌ప్రీత్ కౌర్ (171లి), అలిస్సా హీలీ (170) తర్వాత నిలిచింది.కేవలం 26 ఏళ్ల వయస్సులోనే లారా వోల్వార్డ్ తన ప్రశాంతత, అద్భుతమైన కెప్టెన్సీ, క్లాసికల్ బ్యాటింగ్ టెక్నిక్‌తో దక్షిణాఫ్రికా క్రికెట్‌కు మూలస్తంభంగా మారింది. 2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆమె అద్భుతమైన ప్రదర్శన ఆమెను టోర్నమెంట్ అత్యధిక రన్-స్కోరర్‌గా మార్చడమే కాకుండా, టోర్నమెంట్ అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా నిలబెట్టింది. దక్షిణాఫ్రికా తమ తొలి ప్రపంచ కప్ ఫైనల్ బెర్త్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఇంగ్లాండ్‌పై వోల్వార్డ్ సాధించిన ఈ సెంచరీ మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత స్ఫూర్తిదాయకమైన, క్లాస్‌తో కూడిన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోతుంది.

# సంజూ శాంసన్ జట్టులో అత్యంత దురదృష్టవంతుడు

## మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్

వెటరన్ వికెట్ కీపర్ సంజూ శాంసన్ భారత జట్టులో అత్యంత దురదృష్టవంతుడని మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. తరుచూ అతని బ్యాటింగ్ ఆర్డర్‌ను మారుస్తున్నారని, దాంతో సంజూ బ్యాటింగ్ రిథమ్‌తో పాటు ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందన్నాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా ఆడిన సంజూ శాంసన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 3 శతకాలు సాధించాడు. గిల్ రాకతో మళ్లీ మిడిలార్డర్‌కు మారిన సంజూ శాంసన్.. ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో స్థానంలో ఆడుతున్నాడు.కొన్నిసార్లు నెంబర్ 3లో ఆడితే.. మరికొన్ని సార్లు నెంబర్5, నెంబర్ 8లో ఆడుతున్నాడు. తాజాగా ఆస్ట్రేలియాతో తొలి టీ20లోనూ సంజూ శాంసన్ మిడిలార్డర్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతని బ్యాటింగ్ ఆర్డర్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్ విషయంలో సంజూ శాంసన్‌తో టీమిండియా మేనేజ్‌మెంట్ మ్యూజికల్ చైర్ ఆడుతుందని విమర్శించాడు.'టీమిండియాలో దురదృష్టవంతుడు ఎవరైనా ఉన్నారంటే అది సంజూ శాంసనే. ఓపెనర్‌గా అతను శతకాలు బాదాడు. కానీ ప్రస్తుతం అతన్ని మూడో స్థానం నుంచి 8వ స్థానం వరకు బ్యాటింగ్‌కు పంపిస్తున్నారు. అవకాశం ఉంటే అతన్ని 11వ స్థానంలో కూడా ఆడించేలా ఉన్నారు. సంజూ శాంసన్ వంటి వ్యక్తులకు ఇది నిజంగా బాధకు గురిచేస్తోంది. టాపార్డర్‌లో మెరుగ్గా రాణించిన తర్వాత కూడా అతనికి సరైన బ్యాటింగ్ పొజిషన్ లేదు. అతనికి ఎలాంటి ఆప్షన్ కూడా లేదు. ఎక్కడ ఆడమంటే అక్కడ ఆడాల్సిన పరిస్థితి. మంచి విషయం ఏంటంటే ఆసియా కప్‌లో నెంబర్ 5లో కూడా అతను రాణించాడు. ఇది అతనికి శుభసూచకం. ఎందుకంటే ఇప్పుడు సంజూ శాంసన్ టీ20 వరల్డ్ కప్ 2026కు ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా మారిపోయాడు. నెంబర్ 5లోనే కచ్చితంగా బ్యాటింగ్ చేస్తాడు.'అని క్రిష్ శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు. ఓపెనర్‌గా 12 ఇన్నింగ్స్‌లు ఆడిన శాంసన్ 37.90 సగటు, 183.70 స్ట్రైక్‌రేట్‌తో 471 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి అదిరిపోయే ఆరంభాలు అందించాడు. కానీ శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా జట్టులోకి తిరిగి రావడంతో సంజూ తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసియా కప్ 2025లో మిడిలార్డర్‌లోనూ సంజూ శాంసన్ సత్తా చాటాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో మెరుగ్గా రాణించడంపై ఫోకస్ పెట్టాడు.



# ముంబయి ఇండియన్స్?ను వీడనున్న రోహిత్ శర్మ!

సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ ఫ్యూచర్?పై మరోసారి చర్చ మొదలైంది. వచ్చే సీజన్?కు అతడు ముంబయి ఇండియన్స్?ను వదిలి కోల్?కతా నైట్?రైడర్స్ ఫ్రాంచైజీకి మారనున్నాడని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. రెండేళ్ల కిందట రోహిత్?ను కెప్టెన్సీ నుంచి తప్పించడంతో, వచ్చే సీజన్?కు రోహిత్ నిజంగానే ముంబయిని వదిలేసి కేకేఆర్?కు ఆడాలనుకుంటున్నాడేమోనని నెటిజన్లు అనుకుంటున్నారు. దీనికితోడు కోల్?కతా రీసెంట్?గా చేసిన ఎక్స్?? పోస్టు ఆజ్యం పోసినట్లైంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్?లో 202 పరుగులతో రాణించి, మ్యాన్ ఆఫ్ ది సిరీస్?గా నిలిచిన రోహిత్ వన్డే ర్యాకింగ్స్?లో రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో కెరీర్?లో తొలిసారి టాప్ ప్లేస్?లోకి దూసుకెళ్లాడు. దీంతో రోహిత్?కు మాజీ క్రికెటర్లు, సహచరులు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. ఈ క్రమంలో కోల్?కతా నైట్?రైడర్స్ కూడా ఓ పోస్ట్ చేసింది. ఈ పోస్టుకు ఓ నెటిజన్ రిప్లై ఇస్తూ 'కేకేఆర్?కు రోహిత్ వస్తున్నాడా?' అని కామెంట్ చేశాడు. ఈ కామెంట్?కు కేకేఆర్ 'కన్ఫార్మ్, వరల్డ్? నెం.1 వన్డే బ్యాటర్' అని రిప్లై ఇచ్చింది. దీంతో ఈ వార్తలకు బలం చేకూరింది. 'కన్ఫార్మ్ అంటే అర్థం ఏంటి?' అని కొందరు అడగగా, మరికొందరు ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద ట్రేడింగ్ డీల్ చూడనున్నామంటూ



కామెంట్లు పెట్టారు. దీంతో అభిమానులు కన్?ఫ్యూజన్?కు గురవుతున్నారు. రోహిత్ కోల్?కతాకు వెళ్లడం ఖాయమేనని ఇంకొందరు అభిప్రాయపడ్డారు.ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ తాజా పోస్టుతో ఈ ప్రచారాలకు గురువారం తెరదించింది. 'రేపు మళ్లీ సూర్యుడు ఉదయిస్తాడు. అది మాత్రం పక్కా నిజం. కానీ రాత్రి ( వేళలో సూర్యుడు ఉదయించడం కష్టమే కాదు అసాధ్యం కూడా' రాసుకొచ్చింది. దీనికి బ్యాగ్రౌండ్?లో ముంబయి లోగోతో ఉన్న రోహిత్ ఫొటోను షేర్ చేసింది. ఈ పోస్టులో కేకేఆర్?కు సంబంధించిన నైట్ అనే ఇంగ్లీష్? పదాన్ని హైలైట్ చేసింది. దీంతో రోహిత్ కేకేఆర్?కు వెళ్లనున్నాడన్న ప్రచారాన్ని పరోక్షంగా ముంబయి కొట్టిపారేసింది! ఇలా తాజా పోస్టుతో ఫ్యాన్స్ కన్?ఫ్యూజన్?కు ముంబయి ఫ్రాంచైజీ క్లారిటీ



ఇచ్చింది. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో రోహిత్ శర్మ సక్సెస్?ఫుల్ ప్లేయర్లలో ఒకరు. బ్యాటింగ్?తోపాటు కెప్టెన్సీలోనూ తనదైన మార్క్ చూపిస్తూ తమ ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్?కు ఐదు టైటిళ్లు అందించాడు. 2013, 2015, 2017, 2019, 2020 సీజన్లలో ముంబయిని రోహిత్ ఛాంపియన్?గా నిలిపాడు. 2011లో ముంబయితో చేరిన రోహిత్ 14ఏళ్లుగా అదే జట్టుతో కొనసాగుతున్నాడు. అయితే రెండేళ్ల కిందట రోహిత్?ను కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలు హార్దిక్ పాండ్యకు అప్పగించింది. దీంతో గత రెండు సీజన్లలో రోహిత్ ప్లేయర్?గానే కొనసాగుతున్నాడు. అప్పట్నుంచి రోహిత్?కు ముంబయి మేనేజ్?మెంట్?కు మధ్య గ్యాప్ పెరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది.

# ముగ్గురు వికెట్ కీపర్లపై కన్నేసిన సీఎస్కే!

2026 సీజన్ కోసం చాలా అంచనాలు ఉన్నాయి. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ క్రికెటర్లు మరోసారి ఐపీఎల్‌లో ఆడనున్నారు. ఈ కారణంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ, ధోనీ ఆడే అవకాశం చాలా తక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముగ్గురు వికెట్ కీపర్లను సొంతం చేసుకునేందుకు కన్నేసినట్లు తెలుస్తోంది.2026 సీజన్ కోసం ఒక మినీ వేలం జరుగుతోంది. డిసెంబర్ రెండవ వారంలో మినీ వేలం జరుగుతుందని చెబుతున్నారు. డిసెంబర్ 13-15 మధ్య జరుగుతుందని చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఐపీఎల్ వేలం జరుగుతుండగా, ఈసారి భారతదేశంలో జరుగుతుందని వార్తలు వస్తున్నాయి. ఇది ముంబైలో జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.నవంబర్ 15 నాటికి ప్రతి జట్టు ఐపీఎల్ మినీ వేలం కోసం నిలుపుకునే ఆటగాళ్ల జాబితాను ఖరారు చేస్తుందని చెబుతున్నారు. ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, ఏ జట్లు ఐపీఎల్ మినీ వేలం కోసం ఏ ఆటగాళ్లను విడుదల చేస్తాయి? మినీ వేలంలో వారు ఏ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుంటారు?అదే సమయంలో, గత మెగా వేలంలో ఎవరూ తీసుకోని ఆటగాళ్లు, గత ఐపీఎల్ సిరీస్‌లో తాత్కాలిక ప్రత్యామ్నాయాలుగా ఆడిన వారు మినీ వేలానికి వస్తారని భావిస్తున్నారు. అదే సమయంలో, గాయం కారణంగా గత మెగా వేలంలో పాల్గొనని కామెరాన్ గ్రీన్ వంటి ఆటగాళ్లు కూడా మినీ వేలంలోకి ప్రవేశిస్తారు. ఈ మినీ వేలంలో చాలా మంది ఆటగాళ్లకు అధిక డిమాండ్ ఉంటుంది. ఆ విషయంలో, ఐపీఎల్ మినీ వేలంలో అత్యధిక మొత్తానికి వేలం వేయబడే అవకాశం ఉన్న 3 వికెట్ కీపర్ల జాబితా ఇక్కడ ఉంది.గత మెగా వేలంలో ఇంగ్లాండ్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జానీ బెయిర్‌స్టోను ఎంపిక చేయలేదు. అయితే, ముంబై ఇండియన్స్‌కు చెందిన ర్యాన్ రికిల్టన్‌ను ఐపీఎల్ సమయంలో అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం విడుదల చేసినప్పుడు, జానీ బెయిర్‌స్టో తాత్కాలిక స్థానంలో ఆడాడు. గత సీజన్‌లో ముంబై తరపున 2 ప్లే-ఆఫ్ మ్యాచ్‌లలో ఆడటం ద్వారా అతను చాలా మంది దృష్టిని ఆకర్షించాడు. అనుభవజ్ఞుడైన ఆటగాడిగా కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అతను ఓపెనర్ కాబట్టి సీఎస్కే కూడా ప్రయత్నించే అవకాశం ఉంది. గత మెగా వేలంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ టిమ్ సీఫెర్ట్ ను ఏ జట్టు కూడా ఎంపిక చేయలేదు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక




# సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.








# ఓటీటీలోకి ధూల్ పేట్ పోలీస్ స్టేషన్

డిజిటల్ రంగంలో 100 శాతం వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతోంది ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా . ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్ని సూపర్‌హిట్ సినిమాలు, థ్రిల్లింగ్ సస్పెన్స్ వెబ్ సిరీస్?లను సినీ ప్రియులకు అందించింది. అలాగే అన్‌స్టాపబుల్ అంటూ టాక్‌షోలు, తెలుగు ఇండియన్ ఐడల్ సింగర్ సింగింగ్ షోలను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు అదిరిపోయే వెబ్ సిరీస్ లను అందించింది ఆహా. ఇక ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఆహాలో ఇప్పటికే ఎన్నో రకాల వెబ్ సిరీస్ టాప్ లో దూసుకుపోతున్నాయి. తాజాగా ఓ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ అందుబాటులోకి వచ్చింది.ఆ సిరీస్ మరేదో కాదు ధూల్ పేట్ పోలీస్ స్టేషన్. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ సిరీస్ పై అభిమానుల్లో ఆసక్తి పెంచేశాయి. నేటి నుంచి ఈ సిరీస్ ప్రేక్షకులకు ఆహాలో అందుబాటులోకి వచ్చింది. ఇంట్రెస్టింగ్ స్టోరీతో ఈ సిరీస్ తెరకెక్కిందని అంటున్నారు.తమిళ యాక్టర్స్ అశ్విన్, శ్రీతు కృష్ణన్, గురు ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ కు జస్విని దర్శకత్వం వహించారు. ఆసక్తికరమైన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిరీస్.. ఈ శుక్రవారం( నేటి నుంచి) తెలుగు, తమిళంలో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అలానే ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు కొత్త ఎపిసోడ్ రిలీజ్ అవుతుంది.



# వాళ్లకి సెటిల్ చెయ్ అన్నాడు..

'అఖండ 2' రిలీజ్ సమస్యల మధ్య బండ్ల గణేష్ మాట్లాడిన పాత వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే గణేష్, రామ్ చరణ్‌పై ఒక సంఘటనను గుర్తుచేశారు. గోవిందుడు అందరివాడేలే విడుదలకు ముందు భారీ బకాయిలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, రామ్ చరణ్ తన రెమ్యూనరేషన్ కంటే ముందుగా "ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూసుకో, నా విషయం తర్వాత చూద్దాం" అంటూ ధైర్యం చెప్పాడని తెలిపారు. అఖండ 2 ఆర్థిక వివాదాలు నడుస్తున్న సమయంలో ఈ వీడియో వెలుగులోకి రావడంతో టాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. టాలీవుడ్‌లో నిర్మాతగా, రాజకీయ కార్యకర్తగా, సోషల్ మీడియాలో తన బహిరంగ వ్యాఖ్యలతో ఎప్పుడూ హైలైట్ అవుతూ ఉండే పేరు బండ్ల గణేష్ . ఆయన మాట్లాడితే వివాదం రావడం సహజంగా మారిపోయింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన 'గబ్బర్ సింగ్' ద్వారా స్టార్ ప్రొడ్యూసర్‌గా మారారు.

# ధనుష్ 100 కోట్ల మార్క్

బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ౌ% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా%ౌ%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ౌ%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ౌ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి.






# ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు

బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా%ౌ% కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ౌ% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

# పులిగిల్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**వలిగొండ డిసెంబర్ 07 అక్షరకలం:**

పులిగిల్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బండారి స్వప్న రాములు (విద్యావంతురాలు) అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పులిగిల్ల గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్జించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రజలంతా ఆదరించి గెలిపిస్తే పులిగిల్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి .. గ్రామాభివృద్ధికి పాటుపడతా



**వలిగొండ డిసెంబర్ 07 అక్షరకలం:**

మండల పరిధిలోని సుంకిశాల గ్రామ సర్పంచ్ అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెరుకు లక్ష్మీ శివయ్య అన్నారు.ఆదివారం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.గ్రామ ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని గ్రామాన్ని అన్నిరకాల అభివృద్ధి చేసి జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచా యతీగా తీర్చు దిద్దుతానన్నారు.రాజకీయా లకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేస్తానన్నారు.

# పద్మశాలి భద్రాద్రి జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం




**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 7 :**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, తిరందాస్ యాదగిరి రాష్ట్ర కార్యాలయం లో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల లక్ష్మీనారాయణ దూలం నటరాజ్ లను ఘనంగా సన్మానించారు.. సంఘం బలోపేతానికి జిల్లాల కార్యవర్గ సభ్యులు ప్రతీరోజు కొంత సమయం కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను గుర్తించి సంఘం లో చేర్పించాలని, పేద పద్మశాలి లను, పేద పద్మశాలి విద్యార్థులకు, పేద చేనేత కార్మికులను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం అందించాలని, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు తిరందాస్ యాదగిరి తెలిపారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఉద్యోగులను, ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగులను, ఉత్తమ విద్యార్థులు గా ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారిని సంఘం తరపున సన్మానించుకోవాలని, ప్రతీ నెల 500 రూపాయల చేనేత వస్త్రములు కొనుగోలు చేసి, వారం లో రెండు రోజులు చేనేత వస్త్రములు ధరించాలని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట సంస్థాగత అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరందాస్ యాదగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎనగాండ్ల రాహుల్ కుమార్, కోశాధికారి ఆలె బాలక్రిష్ణ, ఆర్గనైజేషనల్ సెక్రటరీ సిరందాస్ యాదగిరెందర్, ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, ఆడెపు మల్లిఖార్జున్, బొద్దుల గంగయ్య ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్ లు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే సస్పెన్షన్ వేటు తప్పదు

**మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి**

వలిగొండ డిసెంబర్ 07 అక్షరకలం:స్థానిక గ్రామ పంచాయతి ఎన్నికల్లో మండలంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు,కార్యకర్తలు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే,సస్పెన్షన్ వేటు తప్పదని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థులు,వారు తప్ప మిగతావారు,అభ్యర్థులుగా నిలబడి పార్టీ కండువాలు, జెండాలతో,ప్రచారం చేసుకున్నట్లయితే వారిని పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి లేని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని, పత్రిక ప్రకటనలో తెలిపారు.



# గుడుంబా స్థావరాలపై దేవాపూర్ పోలీసుల దాడులు


**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07:**

జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండా (డీ) గ్రామ శివారులో ఆదివారం గుడుంబా స్థావరాలపై దేవాపూర్ ఎస్ఐ గంగారాం, సిబ్బందితో కలిసి దాడులు చేశారు. గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని తెలుసుకొని ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో 1000 లీటర్ల బెల్లం పానకంను గుర్తించగా, బెల్లం పానకంతో పాటు సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారం మాట్లాడుతూ, గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో గుడుంబా నిర్మూలన కోసం ప్రజలందరూ సహకారం చేయాలని, గ్రామంపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్




**నాంపల్లి అక్షర కలం**

నాంపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నేరేళ్ళపల్లి మరియు జాన్ తండా గ్రామాలలో సి ఐ నాంపల్లి సార్ ఆధ్వర్యంలో మర్రిగూడ మరియు నాంపల్లి పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకి లొంగకుండా నిర్భయంగా ఓటు వేసే విధంగా పోలీసులు చర్యలు తీసుకుంటాం అని ఎవరైనా ఎటువంటి గొడవలు చేసిన వారిపై ఎలక్షన్ కేసులు నమోదు చేసి అవసరమైతే రౌడీషీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుంది ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్స్ జరగాలని అవగాహన కల్పించారు.

# గ్రామపాలన అధికారుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షరకలం నల్గొండ**

గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ నూతన జిల్లా కమిటిని ఆదివారం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దాసరి వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి, తిప్పర్తి తాసిల్దార్ కృష? ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నల్గొండ జిల్లా అధ్యక్షులు గా షేక్ జానిమియా, ప్రధాన కార్యదర్శిగా చింతమల శ్రీరాములు, కోశాధికారి యూ. యాదగిరి, కన్వీనర్ సయ్యద్ నజీర్, ఉపాదకులు పల్లా ప్రవీణ్ కుమార్, ఉపాధక్షురాలుగా లావురి నాగలక్ష్మీ, కార్యవర్గ సభ్యులుగా పాతకోట సైదులు, మెట్టు శివకుమార్, బోల్లెద్దు లింగస్వామి, ఎండీ. జంగిర్, దుబ్బ యాదయ్యా, జిల్లా గౌరవ అధ్యక్షలుగా పోలె రామస్వామి, ా టేకుల రాంబాబు ను ఎన్నుకున్నారు.

# మృతిచెందిన అయ్యప్ప భక్తులు విజయనగరం వాసులు

## ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రులు అనిత, మండిపల్లి

విజయనగరం, తమిళనాడులోని రామేశ్వరంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు విజయనగరం జిల్లా వారుగా గుర్తిచారు. ఈ ఘటనపై జిల్లాలో విషాదం అలముకుంది. రోడ్డు ప్రమాదంలో విజయనగరం వాసుల మృతి పట్ల హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను త్వరితగతిన కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా ప్రమాదం జరగడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. తమిళనాడు రామేశ్వరం రోడ్డులో ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన అయ్యప్ప భక్తులు కారు ఆపి నిద్రిస్తుండగా డీఎంకే నేతకు చెందిన మరో కారు వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురు అయ్యప్ప భక్తులు, డీఎంకే కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని తీవ్రంగా గాయపడిన ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం రామనాథపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరో అయ్యప్ప భక్తుడు మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. వీరంతా శబరిమలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ముగ్గురిని ఏపీలోని విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస వాసులుగా గుర్తించారు. మరొకరిని గజపతినగరం మండలం మరుపల్లివాసిగా గుర్తించారు.

# మల్యాల పంచాయతీ అభివృద్ధికి కడారి వీరస్వామిని గెలిపించండి

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ సొత్కు సుదర్శన్**

**మాల్యాల గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు**





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07:**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కడారి వీరస్వామిని అధిక మెజారిటీతో గెలిపించాలని, పంచాయతీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ సొత్కు సుదర్శన్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్న కడారి వీరస్వామికి మద్దతుగా ఆదివారం మంచిర్యాల జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందరరేగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ, కడారి వీరస్వామి కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలుగా వివిధ హెూదాల్లో పనిచేశారన్నారు. ఎన్నికల్లో మల్యాల సర్పంచ్ గా వీరస్వామిని గెలిపిస్తే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష? సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి, ఆయన తనయులు రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు అనుచరుడిగా సేవలు అందించారన్నారు. కార్మిక మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష?తో ఉన్న సత్సంబంధాలతో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తారని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి కడారి వీరస్వామిని గెలిపించాలని కోరారు. ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కదలి శ్రీనివాసరావు, పోలు శ్రీనివాస్, లూథర్, బిదునూరి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్ఎసెస్ తరహాలో టిడిపి కేడర్ పనితీరు

**పార్టీకి నిస్వార్థంగా కృషి చేసేలా సిద్ధం కావాలి**

**పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు సమీక్ష**

**అమరావతి,**

బీజేపీకి ఆర్ఎస్ఎస్ లాగా తెలుగు దేశం పార్టీకి పార్టీ కేబర్ పనిచేయాల్సి ఉందిన టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎలాంటి పదవులు ఆలోచించ కుండా ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు.విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రికగ్నయిజ్డు ప్రైవేట్ పాఠశాలల సంఘ నూతన కార్యవర్గం

### డివిజన్ అధ్యక్షులుగా మరోసారి పసుపులేటి




**అక్షర కలం/ సత్తుపల్లి**

ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సత్తుపల్లి డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనం లో జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా పసుపులేటి నాగేశ్వరరావు ( విశ్వశాంతి విద్యాలయం) మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలకొల్లు శ్రీనివాసరావు ( శాంతినికేతన్ స్కూల్), గొబ్బూరి నాగరాజు ( శ్రీ సత్య సాయి విద్యానికేతన్), కార్యదర్శిగా ఈశ్వర్ (లక్ష్య స్కూల్), కోశాధికారిగా చీకటి శ్రీనివాసరావు (గీతాంజలి స్కూల్), సంయుక్త కార్యదర్శులుగా ఎదుళ్ల మురళీకృష్ణ ( చైతన్య స్కూల్), జుజ్జురి చెన్నారావు ( సరస్వతి స్కూల్), గౌరవ అధ్యక్షులుగా లక్కినేని ప్రసాద్ ( ప్రతిభా స్కూల్),గౌరవ సలహాదారులుగా మందపాటి ప్రభాకర్ రెడ్డి ( కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్), కృష్ణారావు ( సెంచరీ స్కూల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు ఇస్మాయిల్, లక్కినేని ప్రసాద్ ఎన్నిక నిర్వహించారు. సత్తుపల్లి, వేంసూరు ,పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన నిర్వాహకులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్‌లో అక్రమ వేట

### వన్యప్రాణుల లెక్కలపై అటవీశాఖ మౌనం!?

**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి అర్బన్ పార్క్ మరియు పరిసర అటవీ బ్లాకుల్లో జరుగుతున్న అక్రమ వేట కార్యకలాపాలపై వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా జిల్లా టాస్క్‌ఫోర్స్ మరియు అటవీశాఖ సంయుక్త బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ ఎస్, ఎఫ్‌డిఓ మంజుల, ఎసిఎఫ్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి.నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

అయితే అసలు ప్రశ్నలన్నీ ఇంకా సమాధానం లేనివే!అవేమంటే
అర్బన్ పార్క్‌లో నిజంగా ఎన్ని వన్యప్రాణులు ఉన్నాయి?
పార్క్ ఆరంభ దశలో నమోదు చేసిన వన్యప్రాణుల జాబితా ఏమిటి?
ప్రస్తుతం అడవిలో ఎన్ని వన్యజీవులు మిగిలి ఉన్నాయి?
ఈ వేట ఘటనలో ఎన్ని జంతువులు బలి అయ్యాయి?

ఈ కీలక లెక్కలను అటవీశాఖ ఇప్పటివరకు ప్రకటించకపోవడం స్థానికుల్లో సందేహాలు పెంచుతోంది.

వన్యప్రాణుల లెక్కలు ఎందుకు బయటపెట్టడంలేదు?

అర్బన్ పార్క్ ప్రారంభ దశలో నిర్వహించిన సర్వేలో ఒక స్పష్టమైన జాబితా ఉన్నట్టే.
కానీ ఇప్పుడు
ఆ ప్రాథమిక లెక్కలు,
ప్రస్తుతం ఉన్న సంఖ్య,
వేట కారణంగా జరిగిన నష్టం
ఏవీ అధికారికంగా వెల్లడించకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.
"లెక్కల్లో తేడా ఉందా?"
"వేట నష్టాన్ని దాచిపెడుతున్నారా?"
అనే ప్రశ్నలు మరింత బలపడుతున్నాయి.
ఫారెస్ట్ అధికారుల పాత్రపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి
సోషల్ మీడియాలో, స్థానిక సంఘాల్లో చర్చ ఇదే:
పర్యవేక్షణలో నిర్లక్ష్యం జరిగిందా?
అక్రమ వేట జరుగుతుండగా అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారు?
పార్క్‌లో ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాల్సిన చోట వేట ఎలా జరిగింది?
అనే ప్రశ్నలు ఉత్పన్నం ఔతున్నాయి.
అటవీశాఖ మాత్రం అధికారికంగా ఇలా చెబుతోంది:
ఇటువంటి ఆరోపణలకు "గట్టి ఆధారాలు లేవు"
డిఎఫ్ఓ స్పష్టం
"అక్రమ వేటను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. అడవిలో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ప్రజలు సమాచారాన్ని అందించాలి."
అసలు సూత్రధారుల గుట్టు బయటపడుతుందా?
ప్రస్తుతం అరెస్టయిన నిందితులు వేటలో పాల్గొన్నవారేనని చెబుతున్నప్పటికీ
ఈ వ్యవహారానికి వెనుక ఉన్న పెద్దలెవరు?
ఇది ఒక పెద్ద రాకెట్‌లో భాగమా?
మరెవరైనా కీలక వ్యక్తులు ఇంకా బయట ఉన్నారా?
అనే ప్రశ్నలకు విచారణే సమాధానం చెప్పాల్సి ఉంది.

అర్బన్ పార్క్ వేట ఘటనలో వన్యప్రాణుల అసలు లెక్కలు, సాధించిన నష్టం, అధికారుల చర్యలు బయటపడే వరకు ప్రజల్లో అనుమానం ఆందోళన కొనసాగుతూనే ఉంది.
వీటన్నింటికీ సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకు వచ్చి ప్రజల ముందు పెట్టాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.



# ఘసామాజిక మార్పుకు మార్క్సిజమే మార్గం ..సంస్మరణ సభలో తమ్మినేని..

**అక్షర కలం / ఖమ్మం ప్రతినిధి:**



అనేక రుగ్మతలతో కూడిన ప్రస్తుత దోపిడి సమాజ మార్పుకు మార్క్సిజమే మార్గమని నమ్మినవాడు కామ్రేడ్ ఇనుపనూరి జోసఫ్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక మంచికంటి భవనంలో బీవీకే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఇనుపనూరి జోసఫ్ సంస్మరణ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. కామ్రేడ్ జోసెఫ్ మార్క్సిస్టు సైద్ధాంతిక విషయాలను అధ్యయనం చేయడంలో, వాటిని నిత్య జీవిత కార్యాచరణకు అన్వయించడంలో తగిన క్రమశిక్షణను పాటించేవారని కొనియాడారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పటికీ ఆయన ఒక మంచి మార్క్సిస్టు ప్రచారకుడిగా కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి



నుండి రిటైర్ అయిన తర్వాత అనేక సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ,ఆదివారం మీకోసం కమిటీ నిర్వాహకులుగా, స్టడీ సర్కిల్ సభ్యులుగా అనేక రూపాలలో ఆయన సామాజిక సేవా సాంస్కృతిక కార్యకలాపాలులను నిర్వహించారని అన్నారు. జిల్లా కేంద్రంలో 2007వ సంవత్సరం నుండి జరుగుతున్న మార్క్సిస్టు స్టడీసర్కిల్లో ఒక సభ్యుడిగా పాల్గొంటూ, మార్క్సిజం లెనినిజం సైద్ధాంతిక విషయాలను కొత్త తరానికి అందించడం కోసం తపన పడేవారని అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం కామ్రేడ్ జోసెఫ్ కు ఘనంగా నివాళి అర్పించారు.ఆయన కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ జోసెఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం,ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక ప్రాంతాలలో దశాబ్దాల పాటు టీచర్ గా, లెక్చరర్ గా పనిచేస్తూ అనేక వందల మంది విద్యార్థులకు విద్యాబోధన చేశారని తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో పనిచేసే కార్యకర్తలను కామ్రేడ్ జోసఫ్ నిరంతరం ప్రోత్సహించేవారని,వారికి సహకరించేవారిని కొనియాడారు. కెవిపిఎస్, ఆదివారం మీకోసం, బీవీకే లాంటి ప్రజా సంఘాలు,సామాజిక సేవా సంఘాలలో ఆయన అనేక సేవలు అందించారని తెలిపారు. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాజకీయ శిక్షణా కార్యకలాపాలలో నిరంతరం ఆయన చురుకుగా పాల్గొంటూ యువతరాన్ని ప్రోత్సహించేవారిని తెలిపారు. మార్క్సిస్టు సాహిత్యాన్ని భద్రపరుస్తూ తన చుట్టూ ఉన్న వారికి అందించడంలో ఆయన నిత్యం కృషి చేసే వారిని అన్నారు. పార్టీ పట్ల, పార్టీ సిద్ధాంతం పట్ల కామ్రేడ్ జోసఫ్ సార్ అచంచలమైన విశ్వాసం కలిగి ఉండేవారని కొనియాడారు. ఈ సందర్భంగా జోసఫ్ కు ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పి సోమయ్య,మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్,నందిపాటి మనోహర్,ఎస్ కే మీరా, నాయకులు టిఎల్ నర్సయ్య, ఆర్ ప్రకాష్, హిమబిందు, బి వి కె బాధ్యులు ఎస్కే అఫ్జల్ , వాసిరెడ్డి వీరభద్రం .నాగేశ్వరరావు,తుమ్మల వెంకటరావు, గోవింద్ రావు, పురుషోత్తం రావు,కామ్రేడ్ జోసఫ్ సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవం ఎన్నిక



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07:**

తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కటకం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయం సరస్వతీ శిశు మందిర్ లో తపస్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన 15 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలసి ఎన్నికల అధికారి కటకం శ్రీనివాస్, పరిశీలకులుగా యశ్వంతుల వెంకటేశ్, వీరమల్ల వెంకటరమణ రావు ల సమక్షంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బగ్గని రవికుమార్, భారతీ అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కటకం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల అనంతరం జిల్లా పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్, రాష్ట్ర అకడమిక్ కో కన్వీనర్ విద్యాసాగర్, జిల్లా మాజీ అధ్యక్షులు సయింపు శ్రీనివాసరావు, తపస్ జిల్లా నాయకులు చీర సమ్మయ్య, రమాదేవి, నీలేష్ కుమార్, అయిందాల నాగేందర్, మోకెనపల్లి శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ పై సంతకాల సేకరణ

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 07 అక్షర కలం ప్రతినిధి:-**

కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఓట్ చోర్ పై సంతకాల సేకరణ ఆదివారం ప్రారంభంచారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు



దేశవ్యాప్తంగా ఓట్ చోర్ జరుగుతుందని, దీనిని రాహుల్ గాంధీ బెంగళూరులో ఆధారాలతో నిరూపించడం జరిగిందని, బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీ చేస్తుందని, ఇది దృష్టిలో పెట్టుకొని మందమర్రి పట్టణంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్, నాయకులు మంకు రమేష్, ఆకారం రమేష్, మాయ తిరుపతి, సొతుకు ఉదయ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, పోచంపల్లి లక్ష్మి, లింగన్న, శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలంటూ కేంద్రమంత్రికి వినతి

**చిట్యాల : అక్షర కలం,, (డిసెంబర్ 7)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి 65 పై జరుగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసి పట్టణ ప్రజల సమస్యలను తీర్చాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆదివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి నల్గొండ కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారి 65 పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నప్పటికీ నెమ్మదిగా సాగుతుండడం వల్ల పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనులను వేగవంతం చేసి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కన్నెబోయిన మహాలింగం, శీను, కన్నెబోయిన మురళీకృష్ణ, తదితరు నాయకులు ఉన్నారు..

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల : అక్షర కలం (డిసెంబర్ 7)**



కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో వివిధ గ్రామాలలో ఆయన సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా అపరిశకృతంగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలంటే అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పెండింగ్ ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను ఎన్నికల అనంతరం వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, అంతటి నరసింహ గౌడ్, ఆవుల యాదయ్య, సురికి లింగస్వామి, అందే రాములు, బండ గిరిజ, అమనగంటి పారిజాత, సాగర్ల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాపు సీతాలక్ష్మి

### ప్రశాంతినగర్, రుద్రంపూర్ గ్రామపంచాయతీల్లో ప్రచారం

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 7 :**

బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ఆదివారం చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్, రుద్ర%శ్రీ%పూర్ గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు, రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్య గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థించారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

1. ప్రశాంతినగర్ సర్పంచ్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు సీరియల్ నెం.1 ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. 2. రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్య నెం.3 కత్తెర గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కోసం సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఆదరించండి...ఆలేటి కిరణ్ కుమార్.

ఇల్లందు / అక్షర కలం.

గ్రామపంచాయతీలో సుపరిపాలన అందించడం కోసం గ్రామాలను అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనీ దృఢ సంకల్పం తో ఇల్లందు మండలంలో సిపిఎం బలపర్చిన అభ్యర్థులు ప్రజల ముందుకు ఎన్నికల్లో పోటీ కి వస్తున్నారని వారిని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ పిలుపునిచ్చారు. ఇల్లందు సిపిఎం కార్యాలయం ఏలూరి లక్ష్మీనారాయణ భవన్ లో ఆదివారం నామినేషన్ వేసిన సర్పంచ్, వార్డు మెంబెర్ల అభ్యర్థులతో పాటు పార్టీ మండల కమిటీ సభ్యుల, శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆలేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇల్లందు మండలంలో 10గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ తరుపున సర్పంచ్, వార్డు మెంబర్లుగా నామినేషన్ వేయడం జరిగిందని దానిలో భాగంగా సుభాష్ నగర్ గ్రామపంచాయతిలో



బిఆర్ఎస్ తో కుదుర్చుకున్న అవగాహనలో భాగంగా 3వ వార్డు అభ్యర్థిని కొమరం సరోజను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండల అధ్యక్షులు శీలం రమేష్ లకు పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో ఆదరించాలని ప్రశ్నించే గొంతుకలను గెలిపించుకునే భాద్యత ప్రజలది అన్నారు. మిగతా పంచాయతిలో బీజేపీ తప్ప కలిసోచ్చే పార్టీలను కలుపుకొని వెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశం లో సిపిఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, బయ్యా అభిమన్యు,ఎండీ అబ్బాస్, వజ్జా సురేష్, జైబున్నిసా, సోమ సుజాత, సోమ కృష్ణ, విజయ్ మోహన్ సింగ్, ఆర్ బి జె రాజు, ముడిగే రాములు, ముడిగే కృష్ణ కుమారి, దనసరి వసంత,కంగాల కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపై పోరాటమే నా ధ్యేయం..భూక్య ప్రవీణ్





అక్షర కలం/ భద్రాచలం

స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా సారపాక సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి భూక్య ప్రవీణ్ అంబేద్కర్ ఆశయ సాధనతోసారపాక అభివృద్ధిలో భాగంగా నిజాయితీకి పట్టం కట్టాలని అభివృద్ధిలో ముందుకు సాగాలని సారపాక గ్రామంలో ఉన్న ఇంటి పన్నుల సమస్య లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని యువతకు ఉద్యోగ అవకాశాలకు స్వయం ఉపాధి మార్గదర్శనం చేస్తానని ఫారెస్ట్ రెవెన్యూ సరిహద్దు వివాదాలపై సమస్యలను పరిష్కరిస్తానని. సారపాక గ్రామంలో ఈఎస్ఐ సదుపాయం అందుబాటులోకి తీసుకు వస్తామని రోడ్లు డ్రైనేజ్ . వీధి దీపాల సమస్యలపై చర్యలకు పరిష్కారం తక్షణం తీసుకుంటామని ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా నీటి సమస్యలు తీరుస్తామని ఇవి కాకుండా మరిన్ని గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై గురిపెట్టి సారపాకని మరో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాననితమఅమూల్యమైన ఓటు అవినీతిపరులకు వేసి వృధా చేసుకోవద్దని పత్రిక ముఖంగా తెలియపరిచారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ బలపరిచిన తన గుర్తు రెంచి (స్పానర్) గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో సారపాక ప్రజలు దీవించి గెలిపిస్తారని ఆశిస్తూ భూక్య ప్రవీణ్ కార్యకర్తలతో కలిసి మేనిఫెస్టో కరపత్రం విడుదల చేశారు.

## డబ్బు దొంగలు వస్తారు జాగ్రత్త ...రావులపల్లి



అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ గడువు దగ్గర పడుతున్న నేపద్యంలో కొందరు డబ్బుతో ఓట్లను కొనాలని వెంపర్లాడుతుంటారని వారి పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సూచించారు. సిపిఎం,గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసీ జె.ఏ.సి మద్దతిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,వార్డు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచలం పట్టణంలోని వార్డుల్లో ఆదివారం అయన పర్యటన చేశారు. ఈ సందర్భంగా జగదీష్ కాలనీలో జరిగిన సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భద్రాచలం పట్టణానికి రామకృష్ణ సర్పంచిగా ఉంటేనే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని వెల్లడించారు. ఇప్పటికే మానే రామకృష్ణ విజయం ఖరార్ అయిందని, పార్టీనాయకులు, కార్యకర్తలు ఓటర్లందరూఓటుహక్కు వినియోగించుకునేలా ప్రయత్నించాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా గుర్తు చేశారు

### సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించండి మానే రామకృష్ణ

ప్రజా ప్రతినిధిగా అయ్యే అవకాశాన్ని తనకు స్థానిక ప్రజలు కల్పించాలని, ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటేసి ఆశీర్వదించాలని, గెలిస్తే పుణ్యక్షేత్రానికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే చక్కని మ్యానిఫెస్టో తయారు చేయడం జరిగిందని, తమ కూటమి ఎంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుందని ఇవన్నీ తాను సర్పంచ్ గా గెలిస్తే తక్షణమే అమలు చేసి తీరుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్,వార్డు కూటమి అభ్యర్థి కనితి రాదా,తెల్లం కామేశ్వరి,మురాల శిరీష, అయా వార్డ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అభివృద్ధి కూటమితోనే సాధ్యం..మాధవి లత

అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం నేడు బీజేపీ. టీడీపీ. జనసేన కూటమి భద్రాచలం లో సర్పంచ్ అభ్యర్థి గా బలపరిచిన బానోతు హరిచంద్ర నాయక్ గెలుపు కోసం హైదరాబాద్ బీజేపీ నాయకురాలు కొంపెల్ల మాధవీ లత నేడు భద్రాచలం రోడ్ షో



నిర్వహించారు. ఈ రోడ్ షోలో అన్నిరకాల వ్యాపారులను. వీధి వ్యాపారులను అందరిని కలిసి అందరికి బీజేపీ అభ్యర్థి బానోతు హరిచంద్ర నాయక్ గెలుపు తోనే భద్రాచలం అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి. టీడీపీ .జనసేన నాయకులు కార్యకర్తలు. అభిమానులు పాల్గొని రోడ్ షో విజయవంతం చేశారు.

## ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్.

ఇల్లందు / అక్షర కలం.





ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులను,వార్డు మెంబర్లను గెలిపించి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శాసనసభ్యులు కోరం కనకయ్య కు బలం చేకూర్చాలని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అక్షర కలం ప్రతినిధితో మాట్లాడుతూ 10 ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ ఏ గత ప్రభుత్వాలు కానీ ప్రవేశ పెట్టలేని సంక్షేమ పథకాలను నిరుపేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, సంక్షేమ పథకాలను వారికి నేరుగా అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కొత్త రేషన్ కార్డులు అందజేయడం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వడం, స్వ గ్రామమునుండి రాష్ట్ర రాజధాని వరకు ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి మహిళ కుటుంబానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళ కుటుంబానికి, హస్టల్లో ఉండే విద్యార్థులందరూ తినే విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసామని, సన్నవోడ్లను పండించే ప్రతి రైతుకు ప్రోత్సాహకరంగ 500 రూపాయల బోనస్ ఇచ్చామని రైతు రుణమాఫీ,తదితర పథకాలన్నీ పేద వర్గాలకు పంపిణీ, సక్రమంగా వృద్ధులకు పెన్షన్ తదితర పథకాలన్నీ పేద వర్గాలకు అంద చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలం చేకూర్చే విధంగా స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తిగా నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విజ్ఞత కలిగిన ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది మహిళా ప్రభుత్వమని,ఇందిరమ్మ రాజ్యమని పేర్కొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి, గ్రామాన్ని అభివృద్ధి చేస్తా:- కొత్త పల్లి రాజేందర్ రెడ్డి

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,07)



మరికల్ మండలం ,వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాజేందర్ రెడ్డి కి మద్దతుగా గ్రామ ప్రజలు ఆది వారం విస్తృతంగా స్థానిక వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ విషయమై సర్పంచి అభ్యర్థి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఒక అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు కార్యకర్తలు, పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన: - మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,07)



గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మక్తల్ పోలీసులు ఎన్నికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టమని ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు మక్తల్ మండలంలోని మంతన్ గోడు, కాట్రేవుపల్లి గ్రామంలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్సై ప్రత్యక్షంగా సందర్శించి, గ్రామ ప్రజలతో మాట్లాడి ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని, అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు భద్రతా పరిస్థితులను సూక్ష్మంగా పరిశీలించి, అక్కడి పోలీసులు, ఎన్నికల సిబ్బందితో సమన్వయం, సన్నద్ధతపై సమగ్ర చర్చ జరిపారు. సమస్యాత్మకంగా గుర్తించబడిన బూత్లలో అధిక బందోబస్తును ఏర్పాటు చేయడం, అవసరమైన లైటింగ్, బ్యారికేడింగ్, సీసీ కెమెరాలు, క్యూలైన్ నిర్వహణ, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ వంటి సదుపాయాలపై సూచనలు ఇవ్వడం జరిగింది.సందర్శనలో వారు గ్రామంలోని పరిస్థితులు, జనసంచారం, గత ఎన్నికలలో నమోదైన సమస్యలు, స్థానిక సున్నితాంశాలను పరిగణనలోకి తీసుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల రోజున ఎటువంటి అల్లర్లు, బెదిరింపులు, అక్రమ రవాణాలను అరికట్టేందుకు పోలీసులు పూర్తిగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థినే గెలిపించండి పేరువంచ గ్రామంలో ఎమ్మెల్యే దంపతుల ప్రచారం.





అక్షర కలం/ సత్తుపల్లి

కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పర్యటించారు . పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వారు భరోసా ఇచ్చారు..మరెన్నో అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డిని సర్పంచ్ గా గెలిపించే బాధ్యత గ్రామ ప్రజలుగా మీకు ఉంది, అభివృద్ధి చేసే బాధ్యత మాకు ఉంది అని తెలిపారు.. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కల్లూరు ఎ ఎం సి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయుకులు, గ్రామ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత సాయుధ దళాల సేవలు అమూల్యం... ' విజ్ఞాన్ 'లో ఫ్లాగ్ డే.

ఇల్లందు / అక్షర కలం.

భారత సాయుధ దళాల సేవలు, త్యాగాలు నిరుపమానమని, అమూల్యమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. డిసెంబర్ 7వ తేదీ భారత సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇల్లందులోని 'విజ్ఞాన్' విద్యాసంస్థలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ దళాల సేవలను, త్యాగాలను స్మరించుకోవడానికి దేశ ప్రజలు వారికి అండగా నిలబడాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి పతాక దినోత్సవం( ఫ్లాగ్ డే ) దోహదపడుతుందని, స్వాతంత్ర్యానంతరం వారి సంక్షేమం కోసం అప్పటి రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఒక వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని తెలియజేశారు. విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన సైనికులు, మాజీ సైనికులు,వారి కుటుంబ సంక్షేమం కోసం నిధులు సేకరించడం ఈ దినోత్సవం యొక్క ఉద్దేశ్యమని 1993లో ఏర్పాటుచేసిన 'ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ 'అనే సంస్థ ఆ లక్ష్యం కొరకు పాటుపడుతుందని తెలియజేశారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ జీవి.నరసయ్య విద్యార్థులకు' ఫ్లాగ్ డే స్టిక్కర్లు' పంపిణీ చేసి విరాళాల సేకరణ యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. దేశభద్రతకై నిరంతరం కంటిమీద కునుకు లేకుండా,అత్యంత కఠోర పరిస్థితులలో విధులు నిర్వర్తిస్తున్న త్రివిధ సాయుధ దళాల సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే కాక దేశ ప్రజలందరిదీ అని తెలియజేసి దేశం వారికి సర్వదా ఋణపడివుంటుందని " గాలి దానిని కదిలిస్తే ఈ పతాకం ఎగరదు త్యాగం చేసే ప్రతీ యోధుడి చివరి శ్వాస తో అది రెప రెపలాడుతుంది " అని పేర్కొన్నారు.



# ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

-కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి

-నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

-చెన్నుగూడెం, నర్సింగ్ బట్ల, దండంపల్లి గ్రామాలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారం



**అక్షరకలం నల్గొండ**

గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలంలోని చెన్నుగూడెం, దమ్మన్నగూడెం, నర్సింగ్ బట్ల, దండంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా గెలిస్తే ఆ గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాలలో రోడ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు తదితర అన్ని సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఉన్న ప్రభుత్వం గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గ్రామాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి పనులే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థికి మెజార్టీ ఎక్కువ వస్తే తాను ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. నల్గొండ మండలంలో గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెన్నుగూడెం సర్పంచ్ అభ్యర్థి మర్రి సతీష్ యాదవ్,నర్సింగ్ బట్ల నుంచి జకిరా, దండంపల్లి నుంచి మల్ల బోయిన ఆంజనేయులుతో పాటు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం: టాస్క్ ఫోర్స్ ఏసీపీ

**అక్షర కలం/ తల్లాడ**



తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలోని మీర్జా గిలానీ బేగ్ అనే వ్యక్తి ఇంట్లో పేదలకు సబ్సిడీ కింద ఇచ్చే (40) క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు మరో వ్యక్తి మీర్జా ముషారఫ్ పరారీఉన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. రేషన్ బియ్యం విలువ 1,36,000/- ఉంటుందని తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం తల్లాడ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

# ఖమ్మం నగర బాలోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బోడేపూడి విజ్ఞాన కేంద్రం, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం లో డిసెంబర్ 10,11,12 తేదీలలో మంచికంటి హాల్ లో ఖమ్మం నగర బాలోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం బాలోత్సవ్ కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను, ఆలోచనలను పెంపొందినడానికి ఈ బాలోత్సవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, నృత్య, సంగీతం, పాటల పోటీలు స్పెల్బీ, ఫ్యాన్సీ డ్రెస్, బెస్ట్ ఫ్రం వేస్ట్, స్టోరీ టెల్లింగ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, విజేతలైన విద్యార్థులకు 12వ తేదీన బహుమతులు ప్రదానం చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ బహుమతి ప్రధాన



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మరియు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి వేల్పుల విజేత, టి పి ఎస్ కే రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కానూరి హిమబిందు పాల్గొంటారు విలేకరుల సమావేశంలో బి వి కే, టిపిఎస్కే, జె వి వి, పెన్షనర్స్ అసోసియేషన్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల జిల్లా బాధ్యులు సామినేని నాగేశ్వరరావు, ఏడునూతల రవి, ఎన్ గోవిందరావు, వాసిరెడ్డి వీరభద్రం, మోహన్, విప్లవ కుమార్, శ్రీదేవి, మల్లిక, తిరుమలా చార్యులు, వసుంధర, స్వామి, సీత, రామారావు, అరుణ, కళ్యాణం నాగేశ్వరరావు, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్ "ఓటేసి పోండి".!

-వలస ఓటర్లపై అభ్యర్థుల స్పెషల్ ఫోకస్

-రానుపోను ఖర్చులు మావే.. పైఖర్చులు కూడా ఇస్తాం

-హామీ తీసుకుని ముందుగానే ఫోన్ పే.. గూగుల్ పేలో చెల్లింపులు

-ఓటరు జాబితా ఆధారంగా ఓటర్ల అకౌంట్లు సేకరిస్తూ సంప్రదింపులు

-ఎలాగైన పంచాయతీ పీఠాన్ని దక్కించుకునే ప్లాన్.!

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బాబాయ్ నమస్తే.. అంతా కుశలమేనా.. సర్పంచ్ గా పోటీచేస్తున్న.. 11న మన పోలింగ్ ఉంది. పిన్ని, చిన్నోడు. నువ్వు బుధవారం సాయంత్రంలోగా ఊరికి వచ్చేలా ప్లాన్ చేసుకో.. ఏం ఫికర్ పడకు. రానుపోను చార్జీలతోపాటు పై ఖర్చులు కూడా చూసుకుంట. ఈ నంబరుకు ఫోన్ పే ఉందికదా? రవాణా చార్జీలు పంపుతా.. లేదా.. మన ఊరోళు మీ కాలనీలో ఎవరైనా ఉంటే ఓ కారు మాట్లాడుకోని అందరూ రండి.. కిరాయి నేనేఇస్త. నామీద ఒట్టే.. నువ్వు తప్పకుండా రావాలి. నాకు ఓటేయ్యాలి ? వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వలస ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు పడుతున్న పాట్లకు ఇది నిదర్శనం.

## ప్రతి ఓటు కీలకమే....

గ్రామం యూనిట్ గా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే. స్వల్ప తేడా ఓట్లతోనే ఫలితం తారుమారయ్యే అవకాశాలు ఉంటాయి. స్థానిక ఎన్నికలను అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రతీ ఓటరుపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. 'నువ్వా.. నేనా అన్నట్లు ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు శతవిధాలా యత్నిస్తున్నారు. పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ వార్డుల వారీగా అనుకూల ఓట్లపై ఆరా తీస్తూ వారిని ఎలా కలవాలి? అనే దానిపై ప్లాన్ చేస్తున్నారు.

## ఉపాధి కోసం వెళ్లినవారిపై ఫోకస్..

ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన గ్రామ ఓటర్లపై అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. ఎంతమంది, ఎక్కడెక్కడ ఉన్నారని తీస్తున్నారు. అభ్యర్థుల కుటుంబసభ్యులు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్ల ద్వారా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. ఒక్కో గ్రామంలో సుమారు 100 నుంచి 300 మంది వరకు వలస ఓటర్లు ఉన్నట్లు అంచనా వేసుకుంటూ ప్రత్యేకంగా బృందాలను రంగంలోకి దింపారు. వలస వెళ్లిన వారికి ఫోన్లపై ఫోన్లు చేయిస్తున్నారు. ఎక్కడ ఉన్నాపోలింగ్ కు





ఒకరోజు ముందుగానే స్వగ్రామాలకు రప్పించి తమకు అనుకూలంగా ఓటు వేయించుకు నేందుకు పోటీ పడుతున్నారు. వారి ఫోన్ నెంబర్ లు సేకరిస్తూ, వాట్సప్ గ్రూప్ లు క్రియేట్ చేస్తూ వారితో టచ్ లో ఉంటున్నారు.

## ముందస్తు చెల్లింపులు కూడా...

ముందుగానే డబ్బులు పంపిస్తే ఓటర్లు తమకు ఓట్లు వేస్తారని, లేకపోతే వేయకపోవచ్చని భావించి కొందరు అభ్యర్థులు ముందుగానే డబ్బులు ఆన్లైన్ పేమెంట్స్ చేస్తున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒక్కో ఓటరుకు రాకపోకలకయ్యే ఖర్చుతోపాటు అదనంగా ఓటకు రూ.500, 1000 వరకు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. జీవనోపాధి కోసం గ్రామాల నుంచి దూరప్రాంతాలకు వెళ్లిన వారు గ్రామాల్లో జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చినవారు తమకు వచ్చే కూలి డబ్బులు నష్టపోకుండా చెల్లింపులు చేస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారు.

## ప్రత్యేక వాహనాల ఏర్పాటు...

ఓటరు జాబితా ఆధారంగా వార్డుల వారీగా లెక్కలు తీస్తున్నారు. ఒకేచోట ఎక్కువమంది ఉంటే ప్రైవేట్ వాహనం అద్దెకు తీసుకుని రావాలని, లేనిపక్షంలో ఇక్కడి నుంచి పంపిస్తామని హామీ ఇస్తున్నారు. ఎంతమంది. ఓటర్లు గ్రామాలకు వస్తున్నారనేది తెలుసుకుని అందుకు సరిపడా డబ్బులు ఫోన్ పే లేదా గూగుల్ పే చేసేందుకు బ్యాంకు ఖాతా వివరాలు, ఫోన్ పే, గూగుల పే వివరాలు సేక రిస్తున్నారు. రవాణా ఖర్చులకు తోడు పైఖర్చులను సైతం చెల్లింస్తామంటూ ఆఫర్స్ ఇస్తున్నారు

## గుర్తు' కోసం......

పల్లె ప్రచారం జోరుగా సాగుతోంది. కొంత మంది సర్పంచ్ అభ్యర్థులు గుర్తును గుర్తుంచుకోవాలని ఓటర్లకు వారికి కేటాయించిన వివిధ గుర్తులు ఉంగరం, కత్తెర, బ్యాట్లు, ఫుట్బాల్, లేడీస్ పర్స్, టీవీ రిమోట్, తదితర మొత్తం 30 గుర్తులు ఎవరికి కేటాయించిన గుర్తులను ఓటర్లకు పంపిణీ చేసి పడరాని పాట్లు పడుతున్నారు. కులసంఘాల సభ్యులకు నగదు ముట్టజెబుతున్నారు. యువతకు క్రికెట్ కిట్లు, మహిళ సంఘాలకు నగదు. ఓటర్లకు మద్యం పంపిణీ చేస్తున్నారు.

## ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ లు....

ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తోం ది. వాట్సాప్ ద్వారా కూడా అభ్యర్థులు తమ ప్రచారం కొనసాగిస్తున్నారు. తాము గెలిస్తే ఏంచే స్తామో వివరిస్తూ వాట్సాప్ ద్వారా పంపుతున్నారు. విందులు, వినోదాలకు ఆన్లైన్ పేమెంట్లు చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఎలాగు పంచాయతీ పీఠాన్ని దక్కించుకునే ప్లాన్ చేస్తున్నారు..

# గ్రామాల్లో ఊపందుకున్న "పంచాయతీ సమరం"..!!!


**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,07)**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రం లో నా మేషన్ వేసిన అభ్యర్థులకు శనివారం గుర్తులు ఖరారు కావడంతో, ఆదివారం ఉదయం నుండే అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోవడం జరుగుతున్నది. రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు దాఖలు చేయడం, విత్ డ్రా కావడం వంటి తొలి అంకానికి తెరపడింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించడంతో ప్రధాన ఘట్టమైన ప్రచార పర్వం షురూ అయింది. ఇప్పటికే కథన రంగంలోకి నువ్వా నేనా అన్న విధంగా దిగిన కొందరు అభ్యర్థులు అంతర్గతంగా, ప్రచారాన్ని ఆదివారం ,మంది మార్బలం, హంగూ ఆర్భాటాలతో తమకు కేటాయించిన గుర్తులను చేతబట్టుకొని, ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మరికల్ మండల గ్రామపంచాయతీ లతోపాటు, మండల పరిధిలోని చిన్న గ్రామపంచాయతీ లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, కేటాయించిన గుర్తులను ఓటర్లకు చూపిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పోటా పోటీగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ మేనిఫెస్టోలో చేర్చుకొని, ముఖ్యంగా గ్రామాల్లో వేధిస్తున్న విద్యుత్ దీపాలు, మురికి కాలువలు, రోడ్లు తదితర ప్రధాన సమస్యలు తీసుకొని ఇంటింటికి వెళుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. గుర్తులు కేటాయించడమే ఆలస్యం వచ్చిన గుర్తులను వెంటబెట్టుకొని పలాన గుర్తు ఇది అంటూ ప్రాధేయపడుతూ





ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుతం మరికల్ మండలంలో ఎక్కడ చూసిన ఎన్నికల చర్చలు కొనసాగుతున్నాయి. అన్ని పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు సర్పంచ్ బరిలో నిలవడం, అదేవిధంగా వార్డు సభ్యులుగా నిలవడం జరిగింది. వీరి ప్రచారానికి ఇంకా ఆరు రోజుల వ్యవధి మాత్రమే ఉండడం వల్ల తక్కువ సమయం ఉన్నందున ప్రచారంలో వేగం పెంచాల్సిన అవసరం వారికి ఏర్పడింది. ఈ రెండో విడత ఎన్నికలు 14వ తేదీ ఆదివారం జరుగుతున్న విషయం పాఠకులకు తెలుసు కాబట్టి అంతవరకు మరికల్ సర్పంచ్ గా ఎవరు ముందంజలో ఉంటారో ? కొంత సమయం వేచి చూడాల్సిందే!!!



## మరికల్ గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం:

**– పాలమూరు అధ్యయన వేదిక, మరికల్ యువకమండలి.**



**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,07)**

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఆదివారం పాలమూరు అధ్యయన వేదిక మరియు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మరికల్ గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు యువకులు, ప్రజలు పాల్గొన్నారు.సమావేశంలో ప్రతి అభ్యర్థి తమ అభిప్రాయాలను, గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామ భవిష్యత్తు కోసం ఎవరు గెలిచినా పరస్పరం కలిసి పనిచేస్తామని అన్ని నాయకులు హామీ ఇచ్చారు. ఇది గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా యువకులు, మేధావులు, గ్రామ ప్రజలు అభ్యర్థులకు ప్రత్యేకంగా విద్యా వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. ముఖ్యంగా స్టడీ స్కిల్స్ డెవలప్‌మెంట్ సెంటర్స్, సాంకేతిక విద్యా కళాశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటుకులి కృషి చేయాలని అభ్యర్థులను కోరుతూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ఈ విద్యాసౌకర్యాలు అత్యంత అవసరమని గ్రామ ప్రజలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాలమూరు అధ్యయన వేదిక మరియు మరికల్ యువక మండలి కీలక పాత్ర పోషించాయి. శాంతియుతంగా, స్నేహ పూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశం గ్రామ ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది.

## ప్రచారంలో దూసుకుపోతున్న, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి:

**– సర్పంచ్ అభ్యర్థి గూప చెన్నయ్య గుర్తు (ఉంగరం.)**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,07)**

మరికల్: మరికల్ మండల కేంద్రంలో, ఆదివారం సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో మరికల్ సర్పంచ్ అభ్యర్థి,గూప చెన్నయ్య, గుర్తు (ఉంగరం)గెలుపుకై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపు యువ నాయకులు, కార్యకర్తలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఓటర్లను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గ్రామ అభివృద్ధిలో సహకరించాలని అశోక్ నగర్ ఓటర్లను కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రజలకు అందుతున్న పథకాలతో పాటు గ్రామ అభివృద్ధి కొరకు చేయనున్న కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చైతన్యవంతలను చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, అభ్యర్థి చెన్నయ్య, లంబడి రాములు, బొంత మొగిలి, రామకృష్ణారెడ్డి, రామన్ గౌడ్, చెన్నప్ప, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం.

**– అభినందించిన, కుంభం శివకుమార్ రెడ్డి.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,07)**

లింగంపల్లి: నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన భాగ్య జగన్ గౌడ్, ఆదివారం సీవీఆర్ భవన్ లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి ఏకగ్రీవమైన సర్పంచ్ అభ్యర్థి



కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ ఏకగ్రీవానికి సహకరించిన గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి తాను అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్, సదాశివరెడ్డి, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్‌లో రెండో విడత ఎన్నికలు

**–2418 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్**

**– సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



నల్గొండ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న మిర్యాలగూడ డివిజన్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్ పి సిఈఓ శ్రీనివాస రావు, డిఈఓ భిక్షపతి లు హాజరైన ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండలాలలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించారు. కాగా రెండవ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాలలోని 2,418 పోలింగ్ కేంద్రాలలో రెండవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు పివో, ఓపిఓ రెండవ ఓపిఓ, మూడవ ఓపిఓలు మొత్తం కలుపుకొని 2898 మంది పివోలు, 3334 మంది ఓపిఓలు (20 శాతం రిజర్వ్ కలిపుకొని) అవసరం కాగా, ఆ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. మొత్తం 2418 టీములు ఈ రెండవ విడత ఎన్నికలలో విధులు నిర్వహించనున్నాయి.ఎన్నికల పరిశీలకురాలు ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పూర్తిగా, క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే పూర్తి చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఈ – జిల్లా మేనేజర్ దుర్గారావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రతినిధి ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**సూర్యాపేట అక్షర కలం**




డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలలో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందు వలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు . గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలి

**–మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**అక్షరకలం నల్గొండ**





ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని, అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సురక్షితంగా శబరి వెళ్ళొచ్చి మాల ధారణ పూర్తి చేసుకోవాలని అన్నారు.

## సమస్యాత్మక గ్రామలలో పోలీస్ ఫుట్ పెట్రోలింగ్: ఎస్సై కొణిజర్ల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొణిజర్ల మండలంలోని సమస్యాత్మక గ్రామలైన రాజ్యతండ, అమ్మపాలెం గ్రామాల్లో పోలీస్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం స్థానిక గ్రామస్తులు, రాజకీయ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొణిజర్ల ఎస్సై సూరజ్ తెలిపారు. స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ



బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునేలా పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా.: సీమ శివకుమార్: (పుట్బాల్ గుర్తు)





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్, 07)**

మరికల్: మరికల్ మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థి సీమ శివకుమార్, ప్రచార కార్యక్రమం లో భాగంగా మరికల్ వివిధ వార్డుల్లో ప్రజలను కలుస్తూ ఒక అవకాశం ఇవ్వండి మరికల్ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా అని హామీ ఇస్తూ ముందుకు సాగారు. గతంలో ఉప సర్పంచ్ గా తనకు రాజకీయాలపై అవగాహన ఉందని, గ్రామ సమస్యలు తనకు తెలుసని, కాబట్టి ప్రజలు తమపై పూర్తి విశ్వాసం ఉంచి తమ అమూల్యమైన ఓటు (ఫుట్బాల్) గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను ప్రాదేపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి సీమ శివకుమార్, మంగలి వేణుగోపాల్, మరికల్ వివిధ వార్డ్ అభ్యర్థులు, బాలరాజు గౌడ్, బి. రాజు, మోహన్, నరేష్, మహిళా వార్డు సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా:

**– బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రామస్వామి.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్ 07)**

మరికల్ మండల కేంద్రంలో ఆదివారం, బిఆర్ఎస్ అభ్యర్థి, రామస్వామి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మళ్లీ ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా అంటూ ఓటర్లను ప్రాదేపడ్డారు. గతంలో తాను సర్పంచ్ గా చేసినట్టి పనులను ఓటర్లకు గుర్తు చేశారు. తన తన సర్పంచ్ వాళ్ళను వీధి దీపాలు, త్రాగునీటి సమస్య, వ్యవసాయ నీటి సమస్య, శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలను గుర్తు చేశారు. కాబట్టి మరో అవకాశం ఇస్తే మరికల్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వారికి హామీ ఇస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తును చూస్తూ , వ్యక్తిగతంగా తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మరో అవకాశం ఇవ్వమని ఓటరు మహాశయులను ప్రాధేయపడుతూ, దండాలు పెడుతూ ప్రజలతో మమేకమై ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శెట్టి వీరభసంత్ కుమార్, కస్పె గోవర్ధన్, కనుగొంటి నారాయణ, కనుగంటి కృష్ణయ్య, కొండారెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, తదితర కార్యకర్తలు, యువకులు, మద్దతుదారులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955